# వర్కింగ్ జర్నలిస్ట్

సమాచార స్రవంతి

సంపుటి: 13 సంచిక: 5 మే 2024 వెల: రూ. 5/-











## ప్రబీర్, నవ్‌లఖా, ఆసిఫ్‌లకు బెయిలు




## శ్రమజీవుల పోరాటాల మేడే




విజయవాడలో మే3న ప్రపంచ పత్రికాస్వేచ్ఛా దినోత్సవ సందర్భంగా జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శన




ఏలూరులో ప్రపంచ పత్రికాస్వేచ్ఛా దినోత్సవ సందర్భంగా మే 3న “ జర్నలిజాన్ని రక్షించండి - జర్నలిస్టును కాపాడండి” అని నినదించి కొవ్వొత్తుల ప్రదర్శన చేసిన ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రతినిధులు



కాకినాడలో ఏప్రిల్ 16న జరిగిన ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో న్యాయ సలహాసదారు పృథ్వీరాజ్‌ను సత్కరిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు



ఎమ్మిగనూరులో ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం ఫెడరేషన్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పోలీసు అధికారులు

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 13 మే 2024 సంచిక: 5**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| విశాలాంధ్ర విలేకరిపై దాడి .............. | 4 |
| ప్రబీర్, నవ్‌లఖా, ఆసిఫ్‌లకు బెయిలు ............ | 5 |
| జర్నలిస్టులకు ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆర్ధిక సాయం ............................... | 6 |
| ఏలూరులో జర్నలిస్టుల కొవ్వొత్తుల ప్రదర్శన ......................... | 7 |
| జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ ............ | 8 |
| సంపాదకుల సంపాదకుడు తాపీ ధర్మారావు ........................... | 9 |
| ఎమ్మిగనూరులో ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ....................... | 11 |
| ఒప్పుల కుప్ప, ఒడిలో మీడియా ................................. | 12 |
| నరజాతి సమైక్యవరం మే డే ---------------- | 14 |
| శ్రమజీవుల పోరాటాల మే డే.................... | 18 |
| జంగారెడ్డి గూడెంలో ఉగాది ఉత్సవాలు ....... | 22 |
| సుందర ప్రశాంత కిర్గిస్తాన్ ....... | 23 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

డిజైనర్:

**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# నిరంతర పోరుకు మే డే స్ఫూర్తి

ఈ నెలలో రెండు ప్రాధ్యానత గల అంశాలున్నాయి. మే 1 అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. మే 3 ప్రపంచ పత్రికాస్వేచ్ఛా దినోత్సవం. హక్కుల పరిరక్షణ కోసం, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తీకరించే హక్కు కోసం నిన్న నినదించిన లోకం నేడెక్కడికి పోతున్నదో ప్రశ్నించుకునే తరుణంలో ఉన్నాం. 1886లో ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో నగర వీధుల్లో నినదించి నెత్తురు చిందించిన చరిత్ర మసకబారిపోతోంది. పనిగంటలు, సదుపాయాల ఊసెత్తితే పరిస్థితి ఏమవుతుందోననే భయం మనల్ని ఆవరించుకున్నది. "పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్ళు తప్ప" అన్న కారల్‌మార్క్స్ మహనీయుని మాట తలిచేవారు తగ్గిపోతున్నారు. హక్కుల కోసం పోరాటం అంటే కేవలం ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం మాత్రమే అనుకుంటున్నారు. కూడు, గుడ్డ, నీడ ఉన్నాయి కనుక ఇక పోరుబాట అక్కరలేదని భావిస్తున్నారు. బావిలో కప్పలా చుట్టూ ఉన్న మహాసముద్రాన్ని అందులోని విన్యాసాలని గమనించేందుకు కూడా సిద్ధం కావడం లేదు. పెరుగుతున్న అంతరాలను పట్టించుకోవడం మానేస్తున్నాం. తగ్గిపోతున్న ఉపాధి అవకాశాలు మనల్ని ఇబ్బంది పెట్టవని సర్దుకుపోతున్నాం. భావితరాలను కమ్ముకొస్తున్న నిరుద్యోగ రక్కసి కబళించేవరకు కళ్లు తెరవకుంటే అనర్థం జరిగిపోతుంది. మనం కార్మికులం కాదు కంప్యూటర్ శావీలమని సర్దిచెప్పుకుంటూ వేళాపాళా లేకుండా పన్నెండు గంటల పనిచేస్తూ కుటుంబం కోసం కొద్దిపాటి సమయం వెచ్చించాలనే కనీస బాధ్యత విస్మరిస్తున్నాం. మారిన పరిస్థితులకు అనుగుణంగా మన కార్యాచరణ రూపొందించుకోవాలి. పెరిగిన పనిభారం, వత్తిడుల నుంచి బయటపడే ప్రయత్నం చేయాలి. అందుబాటులోకి వచ్చిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మన పనిని మరింత సులువుగా చేసేందుకు వినియోగపడాలే తప్ప మనం యంత్రాలుగా మారేందుకు కాదని అన్నివేళలా గుర్తుంచుకోవాలి. 1886లోని రాజ్యాంగయంత్రం, యాజమాన్యాల స్వరూపం ఇప్పుడు కాలానుగుణంగా కొత్తరూపు సంతరించుకున్నది. సంపద పోగుచేసుకునేందుకు, కనీస హక్కులను కాలరాచేందుకు, పనిభారం పెంచేందుకు, వెట్టిచాకిరి చేయిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా నాణ్యమైన పని కావాలంటే అవుట్‌సోర్సింగ్ మాత్రమే మార్గమని సన్నాయినొక్కులు నొక్కుతున్నాయి. శాశ్వత ఉపాధి కల్పనకు కొత్త మార్గాలు వేయాల్సినవారు ఉన్నవాటిని ఊడగొట్టేందుకు సిద్ధమైనారు. మీడియా యాజమాన్యాలు కూడా తక్కువ తినలేదు. మీడియా స్వేచ్ఛ అంటే ప్రజాసమస్యలను బయటపెట్టేందుకు ఉపయోగించే స్వేచ్ఛగా కాక కేవలం యజమానుల స్వేచ్ఛగా మార్చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా పెరిగిన అంతరాలను, వైరుధ్యాలను గుర్తించి నూతన పోరాట పద్ధతులకు సిద్ధమై కార్మికవర్గ ఐక్యతకు నడుం బిగించాల్సిన తరుణం ఆసన్నమైంది.

# విశాలాంధ్ర విలేకరిపై దాడి

కాకినాడ జిల్లా పిఠాపురంలో ఏప్రిల్ 12న విశాలాంధ్ర విలేకరి కిరణ్‌పై దాడి జరిగింది. పట్టణంలో పట్టపగలు రౌడీ మూకలు హల్చల్ చేయడం స్థానికంగా సంచలనం కలిగించింది. శ్రీపాద వల్లభ క్షేత్రం వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఆటో యూనియన్ పేరుతో కొంతమంది వ్యక్తులు తమ చిత్తం వచ్చినట్లు వ్యవహరిస్తూ అక్కడికి వచ్చే భక్తులపై తరచూ గొడవలకు దిగుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను సైతం వారు చెప్పినంత ఇవ్వకపోతే తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారు. వారి అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నించిన విశాలాంధ్ర దినపత్రిక విలేఖరి బాల్యం కిరణ పై విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కిరణ్ ఫిర్యాదుపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి కిరణ్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విలేకరులపై దాడులు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శి లక్ష్మణ్ కోరారు. నిందితులపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాకినాడ జిల్లా ఏఎస్పీ సతీష్ కుమార్ ఈ కేసు విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని నిందితులను అరెస్టు చేసి శిక్షపడేలా చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి ప్రత్యేక చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని నవీన్ రాజ్ కోరారు.



# సీనియర్ జర్నలిస్ట్‌పై దాడి

ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా అనేక దినపత్రికలలో చానల్స్ లో పనిచేసిన దెందులూరు నియోజకవర్గం కొప్పాక గ్రామానికి చెందిన బంటుమిల్లి బెనర్జీపై కొంతమంది ఏప్రిల్ 12వ తేదీ రాత్రి అకస్మిక దాడి జరిగింది. గ్రామంలో జరిగే కొన్ని అక్రమాలను తన వార్తల ద్వారా బయటపెట్టినందుకు ఈ దాడి జరిగినట్లు భావిస్తున్నారు. తన పైనే కాకుండా తనతో ఆడుకుంటున్న తన ఐదేళ్ల మనవరాలు చిన్నారిపై కూడా అకస్మాత్తుగా దాడి చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఏలూరు సర్వజన ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న వెంటనే ఏలూరు జిల్లా ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జబీర్, హరీష్‌లు తీవ్రంగా ఖండించారు. ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించారు.దాడికి బాధ్యులైన వారిపై వెంటనే కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి వీలుగా చట్టం చేయాలని ఫెడరేషన్ చాలాకాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# భారత్‌లో న్యూస్ రూమ్ మూసేసిన బిబిసి

ఇండియాలో స్వాతంత్ర్యానికి ముందు నుంచి కొనసాగుతున్న న్యూస్ రూమ్‌ను బిబిసి మూసివేసింది. ఇటీవల కాలంలో బిబిసి కార్యాలయాలపై ప్రభుత్వ నిఘా సంస్థలు చేస్తున్న దాడుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు భావిస్తున్నారు. ఆదాయపు పన్ను శాఖ నిరంతర దాడులు, విచారణల అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. వార్తల ప్రసారానికి సంబంధించిన ప్రత్యేకమైన ఏర్పాటు చేసే యోచన మాత్రం కొనసాగుతోంది. జర్నలిస్టులతో కూడిన కలెక్టివ్ న్యూస్ రూమ్ పేరుతో త్వరలో భారతదేశంలో ప్రసారాలు ప్రారంభించనున్నట్లు సమాచారం. వృత్తిపరమైన ప్రమాణాలు కాపాడే విషయంలో జర్నలిజంతో రాజీపడబోమని బీబీసీ స్పష్టం చేసింది. 2002 గుజరాత్ మారణహోమంలో ప్రధాని మోడీ పాత్రను బట్టబయలు చేసిన 'ఇండియా ది మోడీ క్వశ్చన్' అనే డాక్యుమెంటరీ ప్రసారమైన తరువాత ఢిల్లీ ముంబైలోని బీబీసీ కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ దాడులు చేసింది. కేవలం సమాచారం తెలుసుకునేందుకు, నిర్వహణకు సంబంధించిన సమస్యల గురించి కాకుండా ప్రభుత్వం కక్షపూరిత వైఖరి కారణంగా బిబిసి భారత్‌లోని న్యూస్ రూములను మూసివేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీబీసీ మే 1940 నుంచి భారత దేశంలో ప్రసారాలను నిర్వహిస్తోంది.








ప్రముఖ జర్నలిస్టులు

# ప్రబీర్, నవ్‌లఖా, ఆసిఫ్‌లకు బెయిలు

**మూ**డు వేర్వేరు ఉపా కేసుల్లో అరెస్టయి జైళ్లలో ఉన్న ప్రముఖ జర్నలిస్టులకు కోర్టు బెయిలు మంజూరు చేసింది. న్యూస్‌క్లిక్ సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ, ఢిల్లీకి చెందిన జర్నలిస్టు గౌతమ్ నవ్‌లఖా, కాశ్మీర్‌కు చెందిన జర్నలిస్టు అసిఫ్ సుల్తాన్‌లకు బెయిలు లభించడాన్ని జర్నలిస్టు సంఘాలు స్వాగతించాయి. ఈ మేరకు నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఎ.జె), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డి.యు.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్)లు ఒక సంయుక్త ప్రకటనలో బెయిలు మంజూరును స్వాగతిస్తూ ఈ జర్నలిస్టులపై దురుద్దేశపూర్వక ఆరోపణలతో తిరిగి అదుపులోకి తీసుకునే ప్రమాదమున్నదని హెచ్చరించాయి.

ప్రబీర్ పుర్కాయస్థ(73) ఢిల్లీకి చెందిన న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ వ్యవస్థాపక సంపాదకుడు. దేశాన్ని అస్థిరపరిచేందుకు చైనా నుంచి ధనం తీసుకున్నాడనే ఆరోపణలపై ఉపా చట్టం కింద అక్టోబర్ 2023లో అరెస్టు చేశారు. న్యూస్‌క్లిక్‌పై ఆదాయపు పన్ను, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం సహా వివిధ నిఘా విభాగ అధికారులు పదే పదే దాడులు చేశారు. అక్టోబర్‌లో న్యూస్‌క్లిక్‌కు చెందిన 46 మంది వ్యక్తుల ఇళ్లపై తెల్లవారుజామున దాడులు చేసి వ్యక్తిగత మొబైల్‌లు, ల్యాప్‌టాప్‌లతో సహా 480 ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పుర్కాయస్థను అరెస్టు చేసిన సమయంలో వ్రాతపూర్వకంగా ఎందుకు అరెస్టు చేస్తున్నారో తెలియజేయనందున ఇప్పుడు బెయిలు లభించింది. ఇది తమను తాము రక్షించుకోవడానికి, బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి “అరెస్టయిన వ్యక్తికి హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కు”ని ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది.

న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ జర్నలిస్ట్, మానవ హక్కుల కార్యకర్త నవ్‌లఖా (66) 2018లో ప్రసిద్ధ భీమా కోరెగావ్ కేసులో అరెస్టయ్యారు. అతను జైలులో ఉన్న నవ్‌లఖా ఆరోగ్యం క్షీణించడంతో గృహనిర్బంధంలో ఉంచారు. ముంబయిలో గృహనిర్బంధంలో ఉన్న ఆయనకు పెద్దఎత్తున భద్రత కల్పించినందుకు గాను కోటి అరవైలక్షలు చెల్లించాలని ఎన్ఐఏ డిమాండ్ చేసింది. “విచారణ పూర్తి కావడానికి సంవత్సరాల తరబడి పడుతుంది” అని బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ కేసులో 375 మంది సాక్షులను విచారించాల్సి ఉంది.

36 ఏళ్ల ఆసిఫ్ సుల్తాన్‌ను 2018లో మిలిటెంట్లతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఉపా చట్టం కింద అరెస్ట్ చేశారు. ఆయనకు 2022లో జమ్మూ హైకోర్టు బెయిలు మంజూరు చేసింది. వెంటనే అతడిని ప్రజా రక్షణ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఆరేళ్లపాటు జైలు శిక్ష అనుభవించాడు. అతను ఇప్పుడు మరొక కేసులో మళ్లీ బెయిల్ పొందాడు. అయితే మొబైల్‌లతో సహా ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ పరికరాలను ఉపయోగించడంపై కఠినమైన షరతులు విధించబడ్డాయి.

వీరికి బెయిలు మంజూరు కావడం పట్ల మూడు జర్నలిస్టు సంఘాలు స్వాగతించాయి. రాజకీయ ప్రేరేపిత కేసులు జర్నలిస్టులపై అక్రమంగా దాఖలు చేయడాన్ని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (డి.యు.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్‌లు తీవ్రంగా ఖండించాయి. ఇటువంటి అక్రమ కేసులను ఎత్తివేయాలని, జర్నలిస్టులపై అక్రమంగా కేసులు బనాయించకుండా చూడాలని కోరాయి.

# జర్నలిస్టులకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆర్థిక సాయం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదిలక్షల రూపాయల సంక్షేమనిధి ఉంది. ఈ నిధి నుంచి జిల్లాలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, అనారోగ్యం పాలైన, ప్రమాదాల బారిన పడిన జర్నలిస్టులు వెంటనే కోలుకునేందుకు వీలుగా కొంత మొత్తం తాత్కాలిక సహాయంగా అందజేసే ఏర్పాటు చాలా యేళ్ళుగా కొనసాగుతోంది. కొత్త జిల్లాల ఏర్పాటు, ఫెడరేషన్ జిల్లా మహాసభ జరగడంలో జాప్యం కారణంగా జిల్లాలో ఆపదలోని జర్నలిస్టులను ఆదుకునే విషయంలో కొంత జాప్యం జరిగింది. కాకినాడ జిల్లా మహాసభ జరిగి కొత్త కమిటీ ఏర్పాటై ఆ ఇబ్బంది తొలగిపోయింది. కాకినాడలో ఏప్రిల్ 18న జరిగిన ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం పెండింగ్‌లో ఉన్న సహాయం అందించాల్సిన జర్నలిస్టుల ఆర్థిక సహాయం వ్యవహారం వెంటనే పూర్తిచేయాలని నిర్ణయించింది. ఆ మేరకు జిల్లా కమిటీ నేతృత్వంలో పలువురు జర్నలిస్టుల కుటుంబాలకు, అనారోగ్యం పాలైన జర్నలిస్టులకు సహాయం అందించారు. జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దనాపల్లిలో ఇటీవల మరణించిన ప్రత్తిపాడు సూర్య విలేకరి బీశెట్టి నందుబాబు, ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో ఇటీవల మరణించిన ఆంధ్రజ్యోతి విలేకరి సుంకర సత్యనారాయణ కుటుంబానికి పది వేల రూపాయలు చొప్పున చెక్కులను, అనారోగ్యానికి గురైనా ఎండీ అధికార్, కేవీవీఏఎస్ పట్నాయక్, బోట్ల లోవరాజులకు ఐదు వేలు రూపాయలు చొప్పున మే 4వతేదీ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, కోశాధికారి ప్రగడ రామకృష్ణ, రాష్ట్ర నాయకులు ఎండీ అధికార్, ఉపాధ్యక్షుడు బోట్ల లోవరాజు, సీనియర్ జర్నలిస్టు కొత్తూరు బాబురావు, పురె త్రినాథ్, సత్య, మాధవ్ తదితరుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజేఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వి.నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యత్వం కలిగిన సభ్యులు ఇటీవల కాలంలో మరణించిన వారికి పదివేల రూపాయలు చొప్పున, ప్రమాదవశాత్తు గాయపడి అనారోగ్యం పాలైనవారికి ఐదు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలియజేశారు. కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత మొదటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అతి త్వరలోనే మిగతా సభ్యులందరికీ కూడా ఈ ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. మరణించిన విలేకరుల కుటుంబ సభ్యులకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎప్పుడూ తోడుగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరం పాటుపడుతున్న సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజిఎఫ్) మాత్రమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.






# ఏలూరులో జర్నలిస్టుల కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రపంచ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మికవర్గ స్ఫూర్తితో "జర్నలిజాన్ని కాపాడండి – జర్నలిస్టులను రక్షించండి' అనే నినాదంతో మే 3వ తేదీ సాయంత్రం ఏలూరు జిల్లా పరిషత్ ప్రాంగణంలో దేశ నాయకుల విగ్రహాల ఎదుట ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. జర్నలిస్టుల జాతీయ సంఘమైన నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్సు (ఎన్.ఎ.జె) ఇచ్చిన పిలుపు మేరకు ఏలూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్సు అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ)ల ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధనకు పత్రికాస్వేచ్ఛను కోరుతూ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు కె బాలశౌరి మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని, పార్టీలకతీతంగా సంఘాలకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. అలాగే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రపంచ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు సయ్యద్ జబీవుల్లా (జబీర్) మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పత్రికా స్వేచ్ఛకు అడుగడుగునా ఆంక్షలు ఎదురవుతున్నాయని, జర్నలిజాన్ని వృత్తిగా స్వీకరించిన జర్నలిస్టులు అనేక ఇబ్బందులతో వృత్తిని కత్తి మీద సాములా కొనసాగిస్తున్నారని అన్నారు. జర్నలిజాన్ని జర్నలిస్టులను రక్షించుకోవాల్సిన బాధ్యత అంధరిపై ఉందని పిలుపునిచ్చారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో హూంమంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీని నియమించాలని, జిల్లాల్లో పోలీసు ఉన్నతాధికారుల నేతృత్వంలో కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు విధినిర్వహణ సమయంలో ఎటువంటి చట్టబద్ధమైన రక్షణ ఉంటుందో జర్నలిస్టులకు కూడా అటువంటి రక్షణ కల్పించేందుకు వీలైన చట్టం తీసుకురావాలని కోరారు. కొవ్వొత్తుల ర్యాలీని విజయవంతం చేసిన జర్నలిస్టు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులకు పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రుషిరావు, టి.వెంకట్రావు, యర్రా జయదాస్, జర్నలిస్ట్ లు మిల్టన్ ప్రతాప్, చదలవాడ ప్రతాప్, సజ్జి మ్యాచ్యుస్, వీరఘట్టం జయరామ్, ఎస్ వి ఎస్ వాసు, ఏరికిపాటి విజయ్, నూకపెయి కార్తీక్, సతీష్, సన్నీ ,రాజు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి పనిచేయాలని కాకినాడ జిల్లా ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జిల్లాలోని ఫెడరేషన్ సభ్యుల ఆరోగ్యబీమా కోసం ప్రత్యేక సంచిక తీసుకురావాలని సమావేశం తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం ఏప్రిల్ 16న స్థానిక కాకినాడ యుటిఎఫ్ హెూం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గత సమీక్ష సమావేశాలపై, సభ్యత్వాల నమోదు, మీట్ ది మీడియా, ఆడిట్, జర్నలిస్టుల సంక్షేమం పలు అంశాలను నవీన్ రాజు ప్రవేశపెట్టగా సభ్యులందరూ చర్చించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సాధారణ సమావేశం నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఇటీవల మరణించిన రెడ్డి నాయుడు బాబు మరణానికి చింతిస్తూ మౌనం పాటించారు. జర్నలిస్టుల నుండి సేకరించిన డబ్బును రెడ్డి నాయుడు బాబు కుమారుడు పేరున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు రెండు రోజులలో ఆ పనిని పూర్తి చేయడం జరుగుతుందని నవీన్ రాజు తెలిపారు. అతి త్వరలోనే ఫెడరేషన్ సభ్యత్వం కలిగిన వివిధ ప్రమాదాల్లో గాయపడిన సభ్యులకు, మరణించిన సభ్యులకు పెడరేషన్ నుండి అందించాల్సిన సహాయం అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ సంఘ నిర్మాణం బలోపేతం చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని, జర్నలిస్టుల సంక్షేమానికి తగిన కార్యచరణ రూపొందించుకోవడానికి ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఫెడరేషన్‌లో సభ్యత్వం కలిగిన జిల్లా స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ఉన్న సభ్యులకు ఆరోగ్య భీమా పథకం గురించి తెలియజేయడం జరిగిందని, ఒక ప్రత్యేక సంచికకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న తరుణాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని రాజకీయ పార్టీలతో, జిల్లా రిటర్నింగ్ అధికారి, పోలీస్ అధికారులతో మీట్ ద మీడియా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. జర్నలిస్టులకు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇది ఎన్నికల జరిగిన తర్వాత ఫలితాలు వచ్చేముందు మధ్యకాలంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కిరణ్ బేడీ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ న్యాయ సలహాదారులు, న్యాయవాది పృథ్విరాజ్‌ను జిల్లా కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, కోశాధికారి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్ కె మున్ని, జిల్లా నాయకులు దాట్ల లోవరాజు, దాసరి శ్రీనివాస్, వల్లూరు నానాజీ, పుర్రె త్రినాథ్, కర్రీ ధర్మరాజు, వాసంశెట్టి శ్రీనివాస్, మల్లేశ్వరరావు, బాబి, అలమండ ప్రసాద్, బాలకృష్ణ, సత్య, బిందాల సురేష్, రెడ్డి, రాము, హరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకుల సంపాదకుడు తాపీ ధర్మారావు



డాక్టర్ నాగసూరి వేణుగోపాల్

*"పత్రికలు వట్టి మాటల పోగులే కాదు, క్రియాకలాపానికి కూడా దారి తీయాలి. సంఘంలో ఒక కొత్త జీవనకళను కలింగించడంలో చేతనయిన విధంగా పత్రికాముఖంగా పాటు పడాలి."* ఇది తాపీధర్మారావు సంపాదకుడుగా 'కాగడా' వారపత్రికలో సుమారు ఏడు దశాబ్దాల క్రితం రాసిన విషయం! ఈ విషయం ఇప్పటికీ అర్థవంతమేకాదు, మొత్తం మీడియాకు కూడా వర్తిస్తుంది - ఏదేశమైనా, ఏ సమాజమైనా!

**తా**పీధర్మారావును కొందరు జనవాణి, సమదర్శిని, కాగడా మొదలైన పత్రికల సంపాదకుడుగా గుర్తుచుకుంటే %-% మరికొందరు ఎన్నో విజయవంతమైన తెలుగు చలనచిత్రాల స్క్రీన్ ప్లే, సంభాషణల రచయితగా స్మరించుకుంటారు. కొంతమంది కొత్తపాళీ, దేవాలయాలపై బూతు బొమ్మలెందుకు?, విజయవిలాసానికి హృదయోల్లాస వ్యాఖ్య వంటి విభిన్నమైన రచనల కర్తగా ప్రస్తుతిస్తుండగా %-% ఇంకొంతమంది రచయితల సంఘాలకు వారు చేసిన సేవలను కొనియాడుతారు. కానీ వారు చేసిన సేవ ప్రధానంగా ఏమిటో విద్వాన్ విశ్వం, ఆరుద్ర వంటివారు చాలా విస్పష్టంగా పేర్కొంటారు. తెలుగు దినపత్రికల్లో తొలిసారిగా వ్యావహారిక భాషను ప్రవేశపెట్టిన సాహసిగా విద్వాన్ విశ్వం నివాళిగా 'మాణిక్యవీణ'లో ధర్మారావును శ్లాఘించారు. మన తెలుగు సినిమాల్లో వ్యావహారిక భాష ఆయన పెట్టిన భిక్ష అని ఆరుద్ర 'వనిత' మాసపత్రికలో తాపీవారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విశదం చేశారు.

1887 సెప్టెంబరు 19న పుట్టిన తాపీధర్మారావు 1973 మే 8 న కన్నుమూశారు. గిడుగు రామమూర్తి ఆయనకు పర్లాకిమిడిలో పాఠం చెప్పిన గురువు. తాపీ ధర్మారావు విజయనగరంలో చదువుకునే కాలంలో గురజాడ అప్పారావు ఉన్నారు. అయితే, తాపీ వారు గురజాడను కలిసే సందర్భం దొరకలేదు.

ధర్మారావు ఆసక్తి చూపిన అంశాల జాబితాగానీ, తిరిగిన ఊళ్ళ సంఖ్య గానీ, చేసిన ఉద్యోగాల చిట్టాగానీ పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది! శ్రీకాకుళం, విజయనగరం, బరంపురం, పర్లాకిమిడి, చీకటి సంస్థానం, విశాఖపట్నం, మదరాసు, చుండి, ఊర్కాడు, దక్షిణ వల్లూరు, మందసా, చల్లపల్లి విజయవాడ %-% ఇలా చాలా ఊళ్ళలో ఆయన పనిచేశారు. ఉపాధ్యాయుడు, సర్వేయరు, సంరక్షకుడు, అంతరంగిక కార్యదర్శి, మేనేజర్, రిక్రూటింగ్ ఆఫీసర్ %-% ఇలా ఎన్నో ఉద్యోగాలు చేశారు. ఈ ఉద్యోగాల సమయంలో వేట, గుర్రపుస్వారి, తుపాకి పేల్చడం, ఫోటోగ్రఫి, టెన్నిస్ వంటివి నేర్చుకున్నారు. కుస్తీలు, నాటకాలు, మ్యూజిక్ గురించి చెప్పనక్కరలేదు. కనుకనే వారికి జీవితమంటే ఏమిటో తెలుగుబీ జనం భాష ఏమిటో బాగా తెలుసు!

గూడవల్లి రామబ్రహ్మంగారి తోడ్పాటుతో దేవాలయాలపై బూతు బొమ్మలెందుకు %-% అనే శీర్షికతో వ్యాసాలు రాశారు. అంతేకాదు వారితో కలసి 'మాలపిల్ల' తో చలనచిత్రరంగ ప్రవేశం చేశారు. తెలుగు చలనచిత్రాల తొలిదశలో ప్రవేశించిన ధర్మారావు ఒకవైపు సంభాషణలలో వ్యావహారిక భాషను, మరోవైపు హేతుబద్ధతను రంగరించారు. అప్పట్లో తెలుగు సినిమారంగంలో స్క్రీన్ ప్లే పరంగా 'తాపీ స్కూలు' అని ప్రత్యేకంగా పిలిచేవారట.

పత్రికలలో అగ్రస్థానంలో ఉంటూనే సినిమాల్లో పనిచేశారు. ఏక కాలంలో మేధావుల, పండితుల వేదిక అయిన పత్రికారంగంలోనూబీ పామరుల, సామాన్యుల రంజకమైన

సినిమాల్లోనూ రాణించడం చిన్న విషయం కానేకాదు. వారికి ఆ మాధ్యమాల మర్మాలే కాదు, ప్రభావాలు కూడా బాగా తెలిసి వుండాలి!

ధర్మారావు సంభాషణలు రాసిన ప్రతి సినిమా శతదినోత్సవం జరుపుకుంది. వారి దగ్గర ఉపసంపాదకులుగా పనిచేసిన నార్ల వెంకటేశ్వరరావు, పండితారాధ్యుల నాగేశ్వరరావు, పి. శ్రీరాములు మొదలైన వారు తర్వాతి కాలంలో ప్రముఖ సంపాదకులుగా రాణించారు. తాపీ ధర్మారావు సంపాదకుల సంపాదకుడు. తాపీ వారిని చూసి నేర్చుకున్నానని నార్ల వెంకటేశ్వరరావు పేర్కొనడం గమనించాలి.

తన పత్రికాభాషకు స్ఫూర్తి వేమన అని ప్రకటించిన తాపీ ధర్మారావు తెలుగు వారి ఆకాంక్షలు తీరే రీతిలో ఆంగ్లదినపత్రిక వెలువడాలని ఆశించారు!

మొబైల్ : 9440732392

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మే 3 ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ పత్రికా దినోత్సవం , పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి, హక్కును గౌరవించడం, సమర్థించడం, ప్రభుత్వాలకు వారి కర్తవ్యాన్ని గుర్తు చేయడం కోసం పాటించాలని నిర్ణయించారు. 1948 మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన ఆర్టికల్ 19 క్రింద పొందుపరిచిన భావప్రకటనా స్వేచ్ఛకు, విండ్‌హౌక్ డిక్లరేషన్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, 1991లో విండ్‌హౌక్‌లో ఆఫ్రికన్ వార్తాపత్రిక జర్నలిస్టులు కలిసి చేసిన పత్రికా స్వేచ్ఛా సూత్రాల ప్రకటన చేశారు.

ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను మూల్యాంకనం చేయడానికి, మీడియాను వారి స్వాతంత్ర్యంపై దాడుల నుండి రక్షించడానికి వారి వృత్తి సాధనలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళులు అర్పించడానికి పత్రికా స్వేచ్ఛ ప్రాథమిక సూత్రాలను స్మరించుకుంటూ ఈ దినోత్సవం జరుపుకుంటున్నది. 2024లో, ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం ప్రస్తుత ప్రపంచ పర్యావరణ సంక్షోభం నేపథ్యంలో జర్నలిజం ప్రాముఖ్యత, భావ ప్రకటనా స్వేచ్ఛకు అంకితం చేశారు. ప్రపంచ పర్యావరణ సంక్షోభం దాని పర్యవసానాల అన్ని అంశాల గురించి అవగాహన ప్రజాస్వామ్య సమాజాలను నిర్మించడానికి అవసరం. ఇది భావ ప్రకటనా స్వేచ్ఛ, సమాచారం గోప్యత, జర్నలిస్టుల భద్రతపై డిజిటల్ యుగం ప్రభావంపై దృష్టి సారించారు. ఈ సవాళ్లను పరిష్కరించడానికి, కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలను సిద్ధం చేస్తారు. విధాన నిర్ణేతలు, పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, సైబర్ సెక్యూరిటీ మేనేజర్లు న్యాయ నిపుణులతో సహా సంబంధిత వాటాదారులను ఈ రోజు మళ్లీ ఏకం చేస్తుంది, ఈ సమస్యలను అన్వేషించడానికి పత్రికా స్వేచ్ఛ గోప్యతకు అధిక నిఘా వల్ల కలిగే ముప్పులను పరిష్కరించేందుకు నిర్దిష్ట పరిష్కారాలను అన్వేషిస్తారు.




కార్మికుల పనిగంటల కోసం, హక్కుల సాధనకు సాగించిన పోరులో నెత్తురు చిందించిన మే దినోత్సవ స్ఫూర్తిని స్మరించుకుంటూ దేశంలోని కార్మికవర్గానికి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ)లు మేడే శుభాకాంక్షలు తెలియజేశాయి. దేశంలో సాధారణ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో భావప్రకటనా స్వేచ్ఛకు, జర్నలిజం ప్రతిష్ఠకు, హక్కుల పరిరక్షణకు వచ్చిన ముప్పు అంతా ఇంతా కాదు. విద్యార్థులు, రైతులు, లౌకికివాదం గురించి, ప్రజాస్వామ్యం గురించి ప్రస్తావించేవారిపై జరుగుతున్న దాడులకు అంతూపొంతూ లేకుండా పోయింది. ఈ తరుణంలో మే 3 ప్రపంచ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మికవర్గ స్ఫూర్తితో దేశంలోని జర్నలిస్టులు “జర్నలిజాన్ని కాపాడండి – జర్నలిస్టులను రక్షించండి” పేరుతో అన్ని జిల్లా కేంద్రాల్లో మే 3 సాయంత్రం “కొవ్వొత్తులతో నిరసన” తెలియజేయాలని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ)లు కోరాయి. ఈ పిలుపునకు స్పందించి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాల్లోని ఫెడరేషన్ శాఖలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాయి.

# నవయుగ వైతాళికుడు కందుకూరి

కందుకూరి వీరేశలింగం (1848 ఏప్రిల్ 16 – 1919 మే 27 ) సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసాంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు.





# ఎమ్మిగనూరులో ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో మే మూడవ తేదీ ఎమ్మిగనూరులో చలివేంద్రం ఏర్పాటయింది. ఈ చలివేంద్రాన్ని ఎమ్మిగనూరు అర్బన్ రూరల్ సిఐలు మధుసూదనరావు, మోహనరెడ్డిలు ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే చలివేంద్రం ఏర్పాటుచేసినందుకు జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసమస్యలను తమ పత్రికలు, ఛానళ్ల ద్వారా సమాజానికి తెలియజేస్తూ ప్రజల హక్కులు పరిరక్షించే ప్రయత్నం చేసేవారు జర్నలిస్టులని కొనియాడారు. జర్నలిజం కేవలం వృత్తి మాత్రమే కాదని ప్రజలు సామాన్యుల సమస్యలను వార్తా రూపంలో ప్రతిబింబించే సామాజిక బాధ్యత అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సామాజిక స్పృహతో వేసవి ఎండలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు దేవేంద్రమూర్తి, ఉపాధ్యక్షుడు వై వెంకటేష్, దండు ఖాజా, సీనియర్ పాత్రికేయులు రంగయ్య, ఖలీల్, వీరేష్, ఆచారి, గోవిందు, ఇలియాస్, ఖాదర్ బేగ్, కోశాధికారి గజేంద్ర యాదవ్, ఖాదర్ బేగ్, కే రాజు, మునీర్, వై మురళి, తెలుగు సురేంద్ర, తిమ్మారెడ్డి, గఫూర్ విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పులకుప్ప, ఒడిలో మీడియా!

ప్రొఫెసర్ పద్మజ షా

ప్రధాన స్రవంతి మీడియాలో స్వతంత్ర గళాలను మూసేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు యూట్యూబ్‌లో ఉన్న స్వతంత్ర ఛానల్స్ వెంట పడుతోంది. 'బోల్ తా హిందుస్తాన్' అనే హిందీ న్యూస్ ఛానల్‌ని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యూట్యూబ్ నుంచి తొలగించారు. ఏప్రిల్ 4న కేంద్రంలోని ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఈ ఛానల్‌ని రద్దు చేస్తున్నట్లు యూట్యూబ్ నుంచి ఈమెయిల్ ద్వారా సమాచారం వచ్చింది. వెంటనే రాత్రికి రాత్రి తీసివేయడం కూడా జరిగిపోయింది. ఈ ఛానల్‌కి 3 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 40వేల మంది ఫాలోవర్స్ ఉన్నారు. కొన్ని వారాల క్రితం ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ రద్దు చేశారు. ఇప్పుడు మొత్తం ఛానల్‌నే తీసేసారు. ఈ ఛానల్ అల్ప సంఖ్యాకుల, దళిత బహుజనుల సమస్యల మీద వార్తలు చేస్తుంది.

'బోల్ తా హిందుస్తాన్' తతంగం ఇంకా నడుస్తూనే ఉండగా మరో రెండు ఛానల్స్‌కి అదే రకం నోటీసు వచ్చింది. అవి 'నేషనల్ దస్తక్', 'ఆర్టికల్ 19'. ఈ ఛానల్స్ కూడా దళిత బహుజన విషయాల గురించి బలంగా కంటెంట్ చేస్తాయి. ఈ ఛానల్స్ చేసే కార్యక్రమాలను చూసి ప్రభుత్వం ఎందుకు ఇంతగా బెదురుతోంది? పార్లమెంట్ ఎన్నికల్లో హిందుత్వ రాజకీయాల ముసుగు ఈ ఛానల్స్ తొలగిస్తున్నాయనా? 'నేషనల్ దస్తక్' అనే ఛానల్‌కి దాదాపు 94 లక్షల మంది సబ్‌స్క్రయిబర్స్ ఉన్నారు. ఇక ఛానల్‌ని చూసేవాళ్లు మరో 30 లక్షల మందికి షేర్ చేస్తూ ఉంటారు. ఈ ఛానల్ ప్రత్యేకించి దళిత్ బహుజన్ హక్కుల గురించి విస్తృతంగా కవరేజ్ ఇస్తుంది. దళిత బహుజన యువతని జర్నలిస్టులుగా తీసుకుంటుంది. ఇంటర్న్‌షిప్స్ ద్వారా కొన్ని వేలమందిని మీడియా ప్రొఫెషనల్స్‌గా తయారు చేస్తుంది. పెద్ద మీడియా సంస్థలు కవర్ చేయని వార్తలను ఈ ఛానల్ చేస్తుంది. యూపీ బీహార్ లాంటి రాష్ట్రాల్లో ఈ ఛానల్‌కి కొన్ని లక్షలమంది ఫాలోవర్స్ ఉన్నారు. సరిగ్గా మోడల్ కోడ్ ఉన్న సమయంలో, ఎలక్షన్ మధ్యలో ఇంత బలమైన ఛానల్‌ని మూసివేయడం ఎలక్షన్ కమిషన్‌కి ఏ మాత్రం తప్పుగా అనిపించట్లేదు. మూసివేయటానికి ఎటువంటి ప్రత్యేక కారణం ఇవ్వకుండా, ఎటువంటి ప్రక్రియా పాటించకుండా, కేవలం ఉల్లంఘన జరిగిన కార్యక్రమాన్ని తొలగించమనకుండా, మొత్తం ఛానల్‌నే మూసివేయడం ఎంత దౌర్జన్యం?

ఇదే క్రమంలో 'ఆర్టికల్ 19' అనే ఛానల్‌కి కూడా ప్రభుత్వం నుంచి ఇటువంటి బెదిరింపే వచ్చింది. గతంలో కేరళలోని 'మీడియా వన్' అనే సాటిలైట్ ఛానల్‌ని కూడా ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖ లైసెన్స్ రెన్యూ చేయకుండా మూసివేసే పరిస్థితి కల్పించింది. జాతీయ భద్రత నెపంతో, కారణం బహిరంగంగా చెప్పకుండా ప్రభుత్వం కోర్టులో సీల్డ్ కవర్ అందించింది. సీఏఏకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, దాని తరవాత ఢిల్లీలో జరిగిన అల్లర్లను గురించి ఆ ఛానల్ చేసిన విస్తృత కవరేజ్‌లో– ఢిల్లీ పోలీస్ నిష్పాక్షికంగా తమ విధులు చేయలేదని, అల్లర్లలో ఆరెస్సెస్ పాత్ర ఉందని విమర్శలు చేయడం ప్రభుత్వానికి నచ్చక ఛానల్‌ని మూసేసింది. దీనిని దేశభద్రతతో ముడిపెట్టింది. చివరికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఛానల్‌ని దాదాపు సంవత్సరం తరవాత మళ్ళీ తెరవగలిగారు.

మొదటగా, 2014లో బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఈ ధోరణికి బలి అయ్యింది హిందుస్థాన్ టైమ్స్ ఎడిటర్ ఇన్ చీఫ్ బాబీ ఘోష్. ఈయన 2016–17 మధ్య తాను ఎడిటర్‌గా ఉన్న కాలంలో హేట్ ట్రాకర్‌ని రూపొందించి, అందులో దేశవ్యాప్తంగా అల్పసంఖ్యాకుల మీద జరిగిన విద్వేష దాడులను ఎప్పటికప్పుడు నమోదు చేయించాడు. 28 సెప్టెంబర్ 2015లో దాద్రిలో అఖ్లాఖ్‌ని గొడ్డు మాంసం కోసం గోహత్య చేశాడన్న తప్పుడు ఆరోపణలతో పట్టపగలు మూకదాడి చేసి, హత్య చేశాక ఈ హేట్ ట్రాకర్‌ని మొదలుపెట్టారు. ఇది ప్రారంభం అయిన కొన్నాళ్లకే బాబీ ఘోష్‌ని తీసేయమని యాజమాన్యం మీద ప్రభుత్వం నుంచి ఒత్తిడి మొదలైయింది. బాబీ ఘోష్ త్వరలోనే రాజీనామా చేసి వెళ్ళిపోయాడు. పత్రిక వెంటనే తమ వెబ్‌సైట్ నుంచి హేట్ ట్రాకర్‌ని తీసివేసింది. ఇక తరువాతి కాలంలో రవీష్ కుమార్, పుణ్య ప్రసూన్ బాజ్‌పాయి, అభిసార్ శర్మ వంటి దిగ్గజ జర్నలిస్టులను యాజమాన్యాల మీద ఒత్తిడి తెచ్చి ఉద్యోగాలు విడిచి వెళ్లే లాగా చేసింది కేంద్ర ప్రభుత్వం. ఎన్‌డిటీవీ లాంటి న్యూస్ సంస్థల్ని పెట్టుబడిదారీ మిత్రులు స్వాధీనం చేసుకునే పరిస్థితులని సృష్టించింది.

ఒక పక్క కుల వివక్షకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉన్న ఛానళ్లు, పత్రికల మీద, పాత్రికేయుల మీద విరుచుకుపడే ప్రభుత్వం సుదర్శన్ టీవీ, రిపబ్లిక్, టైమ్స్ నౌ, ఆజ్ తక్ వంటి ఛానళ్లు ప్రతిరోజూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టే షోలు చేస్తుంటే చూసీ చూడనట్టు ఉంటోంది. గత కొన్ని నెలల్లో ఈ ఛానళ్లకి నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ అండ్ డిజిటల్ స్టాండర్డ్స్ అథారిటీ విద్వేషపూరిత షోలు చేస్తున్నారని జుర్మానాలు విధించటం చూస్తున్నాం. కానీ ప్రభుత్వం మాత్రం వాటిపై చర్య తీసుకోకపోగా, నియంత్రించే ఊసే లేదు.

గతంలో హత్రాస్‌లో ఒక దళిత మహిళను అగ్ర కులాల వాళ్లు అత్యాచారం చేసి, దారుణంగా హింసించి చంపిన ఘటన తరవాత, దానిని గురించి రిపోర్ట్ చేయడానికి వెళుతున్న సిద్దిక్ కప్పన్‌ను ఇంకా ఒక్క అక్షరం కూడా రాయకముందే అరెస్ట్ చేసి రెండేళ్ల పాటు జైల్లో మగ్గించింది కేంద్ర ప్రభుత్వం. ఈ సంఘటనలన్నిటికీ కామన్ విషయం దళిత బహుజనుల, అల్ప సంఖ్యాకుల రక్షణ, భద్రత, హక్కులు అని గమనించాలి. ఈ ప్రభుత్వం పదే పదే మనకు పంపుతున్న సందేశం – ఈ దేశంలో అగ్ర కులాల, బహు సంఖ్యాకుల ఆధిపత్యమే ఉండాలి. ఇతరుల సమస్యలు తలెత్తినా, గొంతులు లేచినా అణచివేత అనివార్యం. మీడియా మీద అణచివేతను కేవలం 19(1) కోణం నుంచి చూస్తే సరిపోదు. దీనికి ప్రబలంగా కుల మత కోణం కూడా ఉంది. అగ్రకుల పాత్రికేయులను వెంటాడటం వెనుక కూడా వారు ఈ సామాజిక వర్గాలకు మద్దతుగా నిలబడినప్పుడే జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రజాస్వామ్య వాదులం ఎంత మందిమి గుర్తిస్తున్నాం? గుర్తిస్తే మన కర్తవ్యం ఏమిటి?

**(ఆంధ్రజ్యోతి దినపత్రిక సౌజన్యంతో)**

## ఆంధ్రజ్యోతి విలేకరి బాలాజీ మృతి



హైదరాబాద్‌లో ఆంధ్రజ్యోతి బిజినెస్ సీనియర్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న బాలాజీ మే 9వ తేదీ ఉదయం అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, ఎస్.వి.బ్రహ్మం, నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు చీరాలలో జరిగాయి.

## పర్యావరణానికి ముప్పు

2024 వ సంవత్సరంలో మే 9 వ తేదీతో ముగిసిన 130 రోజులలో ప్రపంచ వ్యాప్తంగా 18,47,600 హెక్టార్లలో అడవులు నష్టపోయాం. 24,87,370 హెక్టార్ల కోతకు గురవడం ద్వారా నష్టపోయాం. 1301,82,11075 టన్నుల కర్బన ఉద్గారాల వలన నష్టపోయాం. 42,63,262 హెక్టార్ల భూమి ఎడారిగా మారడం వలన నష్టపోయాం. 34,79,002 టన్నుల విష రసాయనాల వలన నష్టపోయాం. ఇవన్నీ నివారించాలంటే ప్రపంచ దేశాల ప్రజలంతా చెట్లను పెంచడం ఒక్కటే ఏకైక మార్గం. (Source: worldometers)



Hitler appointed Ribbentrop disarmament ambassador, foreign minister of Germany on 18.4.1934

Joachim von Ribbentrop was wine salesman in Europe. He and his wife Annelies joined Nazi party on 1.5.1932. He became the foreign minister of the German Reich from 1938 to 1945. He was close confidant of Hitler. Hitler made him cheat the world by pursuing disarmament pacts. He was ambassador to the United Kingdom. Before World War II he brokered Pact of Steel, an alliance with Fascist Italy and Molotov Ribbentrop Pact, the Nazi-Soviet non-aggression pact. He opposed invasion of the Soviet Union. After WW II he was tried, convicted and hanged at the Nuremberg Trials for war crimes on 16.10.1946.

# నరజాతి సమైక్య వరం – మేడే

ఎ.అమరయ్య

ఈవేళ మేడే. ఎగరేసిన ఎర్రజెండాలు రెపరెపలాడుతున్నాయి. మిగిలున్న కర్మాగారాల గేట్ల ముందు కార్మికుల ప్రభాతభేరీల చప్పుళ్లు వినబడుతున్నాయి. చీలికలు పీలికలయిపోయిన కార్మిక సంఘాలు నరజాతి సమైక్యతను కోరుకుంటున్నాయి. కొన్ని చోట్ల కలివిడిగానూ చాల చోట్ల విడివిడిగానూ ర్యాలీలు జరుగుతున్నాయి. ఆకలిదప్పులతో అలమటిస్తూ ఆకలి కేకలు వేస్తున్న కోట్లాది మంది అభాగ్యాలకు, నాలుగంకెల్లో వేతనమున్నా ఉద్యోగం ఉంటుందో ఊడుతుందోనని కంటి మీద కునుకు లేకుండా వేళ కాని వేళల్లో పని చేస్తున్న కోట్లాది మంది సేవారంగ కార్మికులకు, జనానికింత తిండిపెడుతూ ఎడ్లబండ్లు, పొలం దున్నేనాగళ్లన్న ట్రాక్టర్లతో తరలి వచ్చి దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో గర్జిస్తున్న అన్నదాతలకు మేడే శుభాకాంక్షలు చెబుతున్నాయి. మేడే వేడుక కాదు పోరు దినంగా మారుస్తామని ప్రతిన బూనుతున్నాయి. దైన్నైనా సొమ్ము చేసుకునేందుకు ఎందాకైనా వెళ్లే సత్తా ఉన్న పెద్ద పెద్ద సంస్థలు మేడేను వ్యాపారం చేసేందుకు అందమైన ప్రకటనలకు రంగులద్దుతున్నాయి.

మేడే ఎందుకొచ్చింది? రేయింబవళ్లు పని చేయాల్సి వస్తోందని, పెళ్లాం పిల్లల్ని చూసుకోవాలన్నా కుదరడం లేదని కార్మికులు తిరగబడి రోజుకు 8 గంటలకు మించి పని చేయలేమని తేల్చిచెబితే యాజమానులు కాదన్నారు. ఆకలిమంటల మలమలమాడే అనాథలందరూ లేచారు. అమెరికాలోని చికాగో నగరంలో ఖాకీలు కస్సుమన్నారు. యాజమానులు పోలీసులతో జట్టు కట్టారు. కార్మికుల నెత్తురు కళ్లజూశారు. అనేకమందిని కాల్చి చంపారు. దీంతో దేశదేశాల్లోని కార్మికులు తిరగబడి 8 గంటల పని దినాన్ని ఓ హక్కుగా సంపాయించుకున్నారు. డబ్బున్న మారాజులు, కంపెనీలు పెట్టిన యజమానులు కొంతకాలం కార్మిక సంఘాలను గుర్తించి.. కార్మిక హక్కుల్ని కాపాడుతున్నట్టు నటించి.. చివరకు మేడేను ఓ వేడుకగా మార్చి మేడే ఊపిరి పీల్చివేశారు. బులుగు చొక్కాల స్థానంలో తెల్లచొక్కాలు రావడం, ఎవరికీ పట్టని– లెక్కకు మిక్కిలిగా ఉన్న దిక్కూమొక్కూ లేని అసంఖ్యాక పనివాళ్లను సంఘటితం చేసే శక్తులు లేకపోవడంతో ఇవాళ 8 గంటల పని పోయింది. 12 గంటల పని రివాజైంది. 'పనీపాట లేకుండా ఎంతసేపు నిద్రపోతారు, పెళ్ళాంబిడ్డలతో ఎంత సేపు గడుపుతారనే' నడమంత్రపు మేధావులు రావడంతో.. 'మాకిది కావాలనే' కార్మికవర్గం లేకుండా పోయింది. మధ్యతరగతి మందహాసం రాజ్యమేలుతోంది. చీకటిపడేవేళకు చేతికింత వచ్చిందా లేదా అనేదే ప్రధానమైంది. పోరాడి సాధించుకున్న హక్కులు గంగలో కలిసిపోతున్నాయి. ప్రజాసంక్షేమాన్ని కాంక్షించాల్సిన సాక్షాత్తు పార్లమెంటే ఉన్న కార్మిక చట్టాలను చుట్టబెట్టింది. సంఘం పెట్టుకోవాలన్నా, పని గంటలు పెంచుకోవాలన్నా, పెట్టిన ఫ్యాక్టరీని మూసేయాలన్నా గతంలో ఉండే ఆంక్షలు ఆవిరయ్యాయి. చట్టాలు పాలకులు చుట్టాలయ్యాయి. శాసించే కాలం పోయి యాచించే కాలం వచ్చిందంటున్నారు కొందరు. శోకాల సమయం పోయిందనుకుంటే వంచన ముఖాలు



గాం(డిస్తున్నాయి.
సరిగ్గా ఈ సమయంలో వచ్చిందే ఈ మేడే పుస్తకం. ఇందులో మేడే చరిత్ర మొదలు మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు ఏంగెల్స్, రోసా లక్జెంబర్గ్, లెనిన్ వంటి మేధావుల వ్యాసాలు, మేడే స్ఫూర్తితో ముందుకు సాగిన జార్జి డిమిట్రోవ్, జ్యూలియస్ ఫ్యూజిక్, ఫైడల్ కాస్ట్రో వంటి విప్లవవీరుల ఉపన్యాసాలు, ఓ నాలుగు కార్మికవర్గ గేయాలు ఉన్నాయి. కార్మికవర్గ పోరాట స్ఫూర్తిని నిలపాలన్న సదుద్దేశంతో దేశంలోనే తొలిదైన కార్మికసంఘం ఏఐటీయూసీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఈ పుస్తకాన్ని అచ్చువేయించింది. ఐదు వేల ప్రతులను ప్రింట్ చేయించి కార్మికవర్గ పోరాట చరిత్ర తెలుసుకునేలా కంకణం కట్టుకుంది. ఈ పుస్తక ఆవిష్కరణ ఏప్రిల్ 28న విజయవాడలో జరిగింది. దారిదీపం పత్రికా సంపాదకులు, మార్క్సిస్టు మేధావి డీవీఎస్ వర్మ ఈపుస్తకాన్ని ఆవిష్కరించారు. విశాలాంధ్ర సంపాదకుడు ఆర్వీరామారావు పుస్తకాన్ని పరిచయం చేశారు. ఇప్పటికైనా ఆ సాఫ్ట్ వేర్ రంగ ఉద్యోగులపై దృష్టి పెట్టండయ్యా అంటూ తనదైన శైలిలో వేదికపై ఉన్న కార్మిక సంఘాల నేతలకు చురకలంటించారు. నిజానికి ఈ పుస్తకాన్నీ తీసుకురావడంలో పెద్ద పాత్ర పోషించిన పీకాక్ క్లాసిక్స్ సంపాదకుడు ఏ.గాంధీ రావాల్సి ఉన్నా రాలేకపోవడం పెద్దలోటే. ఆ లోటును అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి కొమ్మాలపాటి శరచ్చంద్ర జ్యోతిశ్రీ తీర్చారు. వ్యాసాలు రాయడం వరకే నా పనైతే ఈ పుస్తకాన్ని తీసుకువచ్చిన బాధ్యత అంతా శరత్ కే దక్కుతుంది. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్ పి.హరినాధరెడ్డి, మేనేజర్ మనోహర్ నాయుడు, తప్పుల్ని సరిదిద్దిన ఎం.రామారావు, జి.రమేశ్ చంద్ర బాబు లాంటి వాళ్ల వెంటపడి బుక్ ప్రింటింగ్ కు పోయేదాకా చూసింది శరత్తే. ఇక, ఈ పుస్తకానికి ముందు మాట రాయడానికే ఆరు నెలల సమయం తీసుకున్నందుకు కించింత్ బాధపడ్డా సరిగ్గా మేడే నాటికి ఈపుస్తకాన్ని బయటకు తేవడంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ఓబులేసు చూపిన చొరవ, మాకిచ్చిన ప్రోత్సాహం మరువలేనిదనే చెప్పాలి. మేడే అంటే ఏ ఒక్కరి గుత్తసొత్తో అని భావించకుండా సీఐటీయూ నేత ఉమామహేశ్వరరావును, ఇఫ్టూ ప్రసాద్‌ను ఇతరుల్ని పిలిచి ఈపుస్తకం మీద మాట్లాడించిన తీరు ఈ సభకు వచ్చిన వాళ్లను ఆకట్టుకుంది. ఈ పుస్తక ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయడంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, వెంకటసుబ్బయ్య వంటి వారు చూపిన శ్రద్ధ అపారమనే చెప్పాలి. ఈ పుస్తకావిష్కరణ ఉందనే చెప్పగానే తరలివచ్చిన నా సహచర మిత్రులు, ఆప్తులు, సహకార భూమి సిబ్బంది, విజయవాడ న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు భద్రం, మోహనరావు, కాకర్ల వెంకటరత్నం లాంటి వాళ్లకు కృతజ్ఞతలు చెప్పాలి.

**"రండోయి సైనికులార**
**సరదారుల పొగరణగించ**
**రారండిచేతులు సాచి**
**పరపీడా గర్వం దించ..."**
**ఇదే నేటి మేడే పిలుపు.**

---

**David Ben Gurion declared Israel Independence from British, beneath a photo of Theodor Herzl on 14.5.1948.**



British Foreign Secy Arthur Balfour declared govt's support to Jewish Homeland. UNO resolved to form Israel on 29.11.1947. David Ben Gurion became Israel's first prime minister. Occupied 60% of the land given to the Palestinians. Theodor Herzl was an Austro Hungarian Jewish journalist, lawyer, writer, playwright, political activist and the father of modern political Zionism. Formed Zionist Organization. Promoted Jewish Immigration to Palestine to form a Jewish State. Golda Meir, one of the signatories of Israel Independence declaration, was the fourth, first and only female, prime minister of Israel from 1969 to 1974.



Vladimir Lenin issued “April Theses” on 16.4.1917 calling for Soviets to take power during Russian Revolution.

The April Theses were ten directives by Lenin upon his return to Petrograd from exile. They were aimed at fellow bolsheviks in Russia. Called for Soviets to seize state power by a slogan ‘all powers to the Soviets’. Denounced liberals and social revolutionaries in the Provisional Government and called for new communist policies. The April Theses influenced October Revolution and are identified with Leninism. Lenin’s arguments reflected those of the Bolshevik leaders like Joseph Stalin. The April Theses received support of the majority delegates from the field and formed the basis of the policy of the entire party.

---

Julius Robert Oppenheimer was Scientific Director of Manhattan Project in World War II. Born as wealthy Jew, by 1936, he became professor at the University of California. Developed quantum mechanics, nuclear physics. In 1942 he was made director of Los Alamos Lab. Atomic Bombs used on Hiroshima and Nagasaki were manufactured here. After WW II he was given key posts in Atomic Energy Commission. He advocated against nuclear energy, hydrogen bombs. His advocacy for arms control, earlier ties with Communist Party, Jewish origin distanced him from govt posts. He was honoured with Enrico Fermi Award in 1963.



---



Benito Mussolini, the dictator of Italy fled from Salo a town and commune, Italy to Italian city Milan on 17.4.1945.

Mussolini founded the Italian Fascist Party and was called ‘Il Duce’ the leader. Was one of the main leaders of the Axis Powers in World War II along with Adolf Hitler of Nazi Germany. Creating a strong alliance with Hitler, Mussolini tried to establish his own empire. Attempting to escape at the end of the war he was captured and executed. Defeat and murder had been the ultimate destinations of any dictator.



Karl Marx, Communist Philosopher, Economist, Sociologist and Revolutionary was born on 5.5.1818.

Karl Marx was born in Tier, Prussia, German state. Most influential figure in modern human history. In 1848 he and Friedrich Engels, published 'The Communist Manifesto'. Described how in the class struggle the workers could seize political power. His most notable 'Das Kapital' was published in 1867. In it the theory of capitalism and its self destructive tendencies were detailed. As per Marx's ideas revolutionary socialist Govts in Soviet Union, China, many East European Countries were formed in the 20th century. Now the Communist Party is split into many. Workers got something to lose. New chains of religiosity, ideological slavery, cancel culture etc made it difficult to change the society.



# భారతదేశ జనాభా 144కోట్లు..!

భారత దేశ జనాభ 144 కోట్లకు చేరిందని యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నివేదిక పేర్కొంది. ఇందులో 24 శాతం 0–14 సంవత్సరాల వయసున్న వారు ఉన్నట్లు వివరించింది. 17 శాతం మంది 10–19 సంవత్సరాల మధ్య వయస్కులున్నారు. జనాభాలో 68 శాతం మంది 10–24 ఏళ్ల మధ్య వయస్కులు కాగా, 7 శాతం మంది 65 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు.

# కార్మికోద్యమ వ్యతిరేకి హిట్లర్

హిట్లర్ జర్మనీ ఛాన్సలర్‌గా నియమితులైన తక్షణమే తన అధికార దర్పాన్ని చూపించడం ఆరంభించాడు. నిరంకుశ వైఖరిని బయటపెట్టుకున్నాడు. ఛాన్సలర్ అయి మూడు నెలలు పూర్తి కాకముందే 1933 మే 2వ తేదీ కార్మిక సంఘాలపై నిషేధం విధించారు.



# శ్రమజీవుల పోరాటాల మేడే

**ఎ.గాంధి,** సంపాదకుడు, పీకాక్ క్లాసిక్స్

మేడే కి పుట్టిల్లు అమెరికా అన్న సంగతి అందరికీ తెలిసిందే. షికాగో నగరంలో 1886 మే ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీ వరకు జరిగిన సంఘటనలు ప్రపంచ కార్మిక వర్గం ఎన్నటికీ మరువలేనివి. మేడేకి ప్రాణం **పని గంటల తగ్గింపు** నినాదం. అది మొత్తం ప్రపంచ కార్మికులందరికీ వర్తించే నినాదం.

యూరప్‌లో 1750 తర్వాత ఫ్యాక్టరీ వ్యవస్థ మొదలైంది. అక్కడ ఇంకా ఫ్యూడల్ వ్యవస్థ ఉండగానే పెట్టుబడిదారులు ఫ్యాక్టరీల యజమానులుగా రంగం పైకి వచ్చారు. అమెరికాకు మాత్రం ఫ్యూడల్ నేపథ్యం లేదు. అది మొదలుకావడమే పెట్టుబడిదారీ విధానంతో మొదలైంది. ఫ్యాక్టరీ వ్యవస్థ ప్రారంభం కాగానే ఫ్యాక్టరీ యజమానులు 'కొత్త బిచ్చగాడు పొద్దెరగడు' అన్నట్టుగా అతి తక్కువ కూలి ఇచ్చి అతి ఎక్కువ గంటలు పని చేయించుకోవడం మొదలుపెట్టారు. వారి ఫ్యాక్టరీలో పనిచేసే మనిషి చస్తాడా బతుకుతాడా అన్న ధ్యాస లేకుండా పని చేయించారు.

ఇది ఏ పరిస్థితుల్లో సాధ్యమైందో చూద్దాం. ముందు ఇంగ్లాండ్‌లోనూ తర్వాత ఫ్రాన్స్‌లోనూ రాచరికానికి వ్యతిరేకంగా విప్లవాలు జరిగాయి. చక్రవర్తులను కూలదోశారు. ఈ విప్లవాలకు ముందు రైతుల్లో అత్యధికులు స్వతంత్రులు కాదు. వారు దొరలకు, మతాధిపతులకు వెట్టి చేయాల్సి వచ్చేది. వారికి చిన్నదో పెద్దదో మడి చెక్క ఉండేది. అది కాక గ్రామ ఉమ్మడి భూములను సాగు చేసుకునే అవకాశం ఉండేది. అయితే అందులో వచ్చిన ఆదాయంలో ఒక భాగం దొరలకి, మరో భాగం మతానికి పన్నుల రూపంలో చెల్లించుకోవాల్సి వచ్చింది. ఏదైనా కష్టం వచ్చినా నష్టం వచ్చిన దొరే దిక్కు. దొరే కొట్టినా తిట్టినా అన్యాయం చేసినా పనుండాల్సిందే తప్ప మరో దారి లేదు. ఎందుకంటే, న్యాయమూర్తి కూడా దొరే. ఆవేళ అత్యధిక రైతుల్ని రైతులు అనడం కంటే దాసులు అంటే సబబుగా ఉంటుంది.

విప్లవాలు తర్వాత పరిస్థితి మారింది. దాసులు స్వతంత్రులయ్యారు. దొరకు, మతాధిపతికి వారు వ్యక్తి చెయ్యక్కర్లేదు. పన్నులు కట్టక్కర్లేదు. అయితే అంతకుముందు దాసులకు ఉన్న మడి చెక్కల్ని దొరలు లాగేసుకున్నారు. గ్రామ ఉమ్మడి భూములను కూడా వారు స్వాధీనం చేసుకున్నారు.

బతకడానికి ఏ ఆధారాలు లేని "స్వతంత్ర" కార్మికులు పుట్టిన తీరు అది.

ఈ స్వతంత్రులకు ఏ దొర దగ్గర ఏ యజమాని దగ్గర పనిచేయకుండా చచ్చిపోయే స్వేచ్ఛ దొరికింది. కానీ బతికుండాలంటే మాత్రం ఎవరో ఒక యజమాని దగ్గర పని చేయక తప్పని, మరే దిక్కు దివాణం లేని జనం, అప్పుడే తలెత్తుతున్న కార్ఖానా యజమానులకు అప్పనంగా దొరికిపోయారు. పని గంటల విషయంలోనూ, కూలి రేట్ల విషయంలోనూ బేరసారాలాడే స్తోమత గాని మరో దారి కానీ లేని కార్మికులు ఒకవైపు, ఫ్యాక్టరీ యజమానులు మరోవైపు మోహరించడం మొదలైంది. ఈ రెండు వర్గాలు అప్పటికి కొత్త వర్గాలే. అంతకు ముందు లేని వర్గాలే. ఉత్పత్తి పద్ధతులూ కొత్తవే. ఈ వ్యవస్థ బలపడిన కొద్దీ పెట్టుబడిదారులు ఆర్థిక వ్యవస్థకు అధిపతులయ్యారు క్రమంగా యూరప్‌లో అన్ని దేశాల్లోనూ వారు భూస్వాములను పక్కకు నెట్టి రాజకీయ అధికారాన్ని కూడా కైవసం చేసుకున్నారు.

కార్మికుల నిరసనలూ, పని గంటల తగ్గింపు కోసం డిమాండ్లూ, కూలి రేట్లు పెంచాలనీ, తమకు సంఘం పెట్టుకునే హక్కు కావాలనీ నినాదాలు వగైరా... దాదాపు ఫ్యాక్టరీ వ్యవస్థ తొలిదశ నుంచే మొదలయ్యాయి. కార్మికులు ఎవరికి వారు ఒంటరిగా నిస్సహాయంగా ఫ్యాక్టరీల్లో చేరినప్పటికీ తర్వాత తమలాంటి వారే అనేక మందితో కలిసి పనిచేయడం కారణంగా వారిలో క్రమంగా సంఘీభావ స్ఫూర్తి మొదలయింది. ఆ స్ఫూర్తితోనే తమ అసంతృప్తిని వారు వ్యక్తం చేయడం మొదలయింది. ఇది ఫ్యాక్టరీ వ్యవస్థలు తలెత్తిన దేశాలన్నిటికీ వర్తిస్తుంది. ఉదాహరణకి అమెరికాని చూద్దాం:

పనిగంటలు తగ్గించాలనే నినాదంతో అమెరికాలో 1806లో పాదరక్షల పరిశ్రమలో సమ్మె జరిగింది. యాజమాన్యం ప్రభుత్వ సహకారంతో దానిని పాశవికంగా అణిచిపారేసింది. సమ్మె నడిపిన నాయకులు అందరినీ ప్రభుత్వం జైళ్ళలో కుక్కింది. యజమానులు వాళ్లపై కేసులు నడిపారు. అయితే ఆ సందర్భంగా కార్మికుల పని పరిస్థితుల గురించి దర్యాప్తు జరిగింది. అందులో తేలిందేమంటే పనిగంటలకు పరిమితి లేకుండా పోయిందని రోజుకు 19, 20 గంటలసేపు పనిచేసిన సందర్భాలు కొల్లలుగా ఉన్నాయనీ తెలిసింది.

అటువంటి దారుణమైన పరిస్థితుల్లో కార్మికులకు వేరే ఎవరో వచ్చి తిరగబడమని బోధించాల్సిన అవసరమే లేదు. విపరీత పరిస్థితులు విపరీత స్పందనకు దారి తీయక తప్పదు. ఆ తర్వాత అమెరికాలో 1820లలోను 1830లలోను అనేక సమ్మెలు ఇదే నినాదంతో జరిగాయి. ఫిలడెల్ఫియాలో 1827లో మొదటిసారి 10 గంటల పనిని చట్టబద్ధం చేయాలనే నిర్దిష్ట నినాదంతో సమ్మె జరిగింది. అదే ఏడాది మెకానిక్కులు మొట్టమొదటిసారి సంఘంగా ఏర్పడ్డారు. పదిగంటల పని అనే నినాదంతోనే 1834లో బేకరీ కార్మికులు పెద్ద సమ్మె చేశారు. **పదిగంటల పని** అనే ఈ ఉద్యమం ఎంత బలంగా సాగిందంటే 1837 నుంచి 1841 వరకు అమెరికా అధ్యక్షునిగా ఉన్న మార్టిన్ వాన్ బ్యూరేన్ ఆ

డిమాండ్‌కి 1837 లోనే తలవొగ్గాడు. అయితే ప్రభుత్వ పనుల్లో పనిచేసే వారికి మాత్రమే దాన్ని ఆయన వర్తింప చేస్తూ ఓ **డిక్రీ** జారీ చేశాడు. ఆ తర్వాత పదిగంటల పనిని సార్వత్రికంగా అమలు చేయాలని నినాదంతో ఉద్యమం కొనసాగింది. అంటే అన్నిచోట్ల ప్రైవేట్ పబ్లిక్ అనే తేడా లేకుండా దాన్ని వర్తింప చేయాలనే డిమాండ్‌తో ఉద్యమం నడిచింది.

ఆ వెంటనే రోజుకు 8 గంటల పని అనే ఉద్యమం ప్రారంభమైంది. అది అమెరికాలో ఇంకా బలం పుంజుకోకముందే, ఈ నినాదం ఆస్ట్రేలియాలో ప్రతిధ్వనించింది. 1856లో భవన నిర్మాణ కార్మికులు **8 గంటల పని, 8 గంటల వినోదం, 8 గంటల విశ్రాంతి** అనే నినాదంతో పెద్ద ఉద్యమాన్ని నడిపారు. తర్వాత క్రమంగా అది ఒక అంతర్జాతీయ నినాదంగా ఎలా మారిందో చూద్దాం:

అమెరికాలో 1861-1865 మధ్య అంతర్యుద్ధం జరిగింది. అంతకుముందు అమెరికా దక్షిణ రాష్ట్రాల్లో బానిసత్వం ఉండేదన్నది తెలిసిందే. అంతర్యుద్ధం తర్వాత బానిసత్వ వ్యవస్థ రద్దయిపోయింది. ఆ తర్వాత కార్మికోద్యమం మరింత వేగంగా పెరిగింది. అంతవరకు అమెరికాలో వివిధ ప్రాంతాల్లో ప్రాబల్యం కలిగిన 30 ట్రేడ్ యూనియన్లు కలిసిపోయి ఒకే జాతీయ యూనియన్‌గా ఏర్పడ్డాయి. అదే నేషనల్ లేబర్ యూనియన్ **ఎన్ ఎల్ యు.** దాని అధ్యక్షుడు **విలియం సిల్విన్.** దాని మొదటి జాతీయ మహాసభ 1866 ఆగస్టులో జరిగింది. దానిలో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించేదాకా పోరాడాలి అనే తీర్మానం ఆమోదం పొందింది.

అంతకు రెండేళ్ల ముందే వివిధ దేశాల కార్మిక నాయకులు లండన్‌లో అంతర్జాతీయ కార్మిక సంస్థని నెలకొల్పుకున్నారు. దాన్నే ఫస్ట్ ఇంటర్నేషనల్ అంటారు. ఆ సంస్థ సభ్యులు కొందరితో సిల్విన్‌కు సంబంధాలు ఉన్నాయి. **ఎన్ ఎల్ యు** తొలి మహాసభ జరిగిన 15 రోజుల్లోనే జెనీవాలో మొదటి ఇంటర్నేషనల్ మహాసభ జరిగింది. అందులో అమెరికా కార్మిక ప్రతినిధులు ఎనిమిది గంటల పని తీర్మానం ప్రతిపాదించారు. దానిని మహాసభ ఆమోదించింది. ఆ రోజు నుంచి **8 గంటల పని దినం** కోసం జరిగిన ఉద్యమం అంతర్జాతీయమైంది.

బానిసత్వం రద్దయ్యాక కార్మికోద్యమం మరింతగా పుంజుకుంది అన్నాం కదా! అదే మాట 1867లో వెలువడిన తన పెట్టుబడి మొదటి సంపుటిలో మార్క్స్ పేర్కొన్నాడు. స్థూలంగా ఆయన అన్నది ఇది: అమెరికాలో ఒక భాగం మానిసత్వంలో మగ్గినంత కాలం ఒక స్వతంత్ర కార్మికోద్యమం అన్నది కుంటుబడింది. నల్ల కార్మికులు బానిసలుగా ఉన్నంతకాలం తెల్ల కార్మికులు విమోచన పొందటం సాధ్యం కాదు. బానిసత్వం అంతరించాకనే ఒక కొత్త శక్తివంతమైన జీవితం అక్కడ పెల్లుబికింది. 8 గంటల పని దినం కోసం ఒక మహోద్యమం తలెత్తింది.

నల్ల కార్మికులు బానిసలుగా మగ్గినంత కాలం తెల్ల కార్మికులు విమోచన పొందలేరు అన్న ఈ సూత్రీకరణ సారాన్ని వేరే సమాజాలకు వేరే సందర్భాలకు కూడా వర్తింపజేయవచ్చునని నేను భావిస్తున్నాను. ఉదాహరణకి మన సమాజంలో దళితులు, ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్ష విషయంలో మార్క్స్ సూత్రీకరణ పూర్తిగా వర్తిస్తుంది. అలాగే మన పితృస్వామిక సమాజంలో స్త్రీల పట్ల వ్యక్తం అవుతున్న వివక్షకు కూడా ఇది వర్తిస్తుంది. ఈ సూత్రాన్ని ముఖ్యంగా కార్మిక ఉద్యమ సారథులు గుర్తుంచుకోవాలి. సమాజంలో కొన్ని భాగాలు వివక్షకి, ఉపేక్షకి, ద్వేషానికి గురవుతున్నంత కాలం మిగిలిన భాగాలకు విడిగా సుఖ సంతోషాలు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలూ దొరకనే దొరకవు. అది గుర్తుంచుకోవాల్సిన సూత్రం.

8 గంటల ఉద్యమం యూరప్ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలలో వ్యాపించి అంతర్జాతీయ కార్మికుల సంఘీభావదినంగా మారింది. ఈ దేశాలన్నిటా ఎనిమిది గంటల లీగ్స్ ఏర్పడ్డాయి. 8 గంటల పని దినాన్ని సాధించడం కోసం పోరాటానికి కార్మికుల్ని సన్నద్ధం చేయడమే వాటి ప్రధానమైన కర్తవ్యం. అమెరికా అంతర్యుద్ధం ముగిసిన మూడేళ్లకు అంటే 1868లో అమెరికా కాంగ్రెస్ ఎనిమిది గంటల పది దినాన్ని ఆమోదిస్తూ తీర్మానించింది. ఇది పోరాటాల ఒత్తిడి వల్లనే సాధ్యమైంది. అయితే అది ప్రభుత్వ పనులు చేసే వారికి మాత్రమే వర్తింపజేసింది. అంతకుముందు 1834లో లాగానే ఈ నిర్ణయం కూడా ప్రైవేటు రంగాన్ని యజమానుల ఇష్టా ఇష్టాలకు వదిలేసింది. ప్రైవేటు రంగానికి కూడా దాన్ని వర్తింపజేయాలని మళ్ళీ వెంటనే పోరాటాలు జరిగాయి. ఏ ఒక్క చిన్న సదుపాయం కూడా కార్మిక వర్గానికి పోరాటం లేకుండా దక్కలేదని మనం గుర్తుంచుకోవాలి. అమెరికా పెన్సిల్వేనియా బొగ్గు గనుల్లో 1875లో ఒక పెద్ద సమ్మె జరిగింది కార్మికులకు ఒక గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం, యాజమాన్యం కుమ్మక్కై పదిమంది కార్మిక నాయకులను ఉరితీశారు. అనేకమంది గని కార్మికుల్ని జైళ్ళల్లో కుక్కారు.

ఈ చర్యతో శ్రామిక వర్గం బెదిరిపోలేదు. పైగా మరింత సమరశీలంగా తయారైంది. రెండేళ్లు తిరగక ముందే రైలు రోడ్డు కార్మికులు, ఉక్కు కర్మాకారాల కార్మికులు జాతీయస్థాయిలో ఎనిమిది గంటల పని దినం కోసమే సమ్మెకు దిగారు. ప్రభుత్వం పెట్టుబడిదారులు కలిసికట్టుగా ఆ సమ్మెను కూడా అణిచేశారు. కానీ ఈసారి వారికి అది అంత సులభం కాలేదు. ఆ తర్వాత దశకం అంటే 1880 నుంచి 1890 వరకు సాగిన కాలాన్ని **పోరాట దశకంగా** చెప్పవచ్చు.

1881 నుంచి 1884 వరకు లెక్కిస్తే అమెరికాలో ఎనిమిది గంటల పని దినం కోసం 500 సమ్మెలు జరిగాయి. వాటిలో 1,50,000 మంది కార్మికులు పాల్గొన్నారు. కాగా 1885లో ఒక్క ఏడాదిలోనే 700 సమ్మెలు జరిగాయి. వాటిలో రెండు లక్షల 50 వేల మంది కార్మికులు పాల్గొన్నారు. ఆ తరువాత సంవత్సరం 1886లో ఏకంగా 1500 సమ్మెలు జరిగాయి వాటిలో ఆరు లక్షల మంది కార్మికులు పాల్గొన్నారు. 1884లో **అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్** తన మహాసభలో ఎనిమిది గంటల పని దినంపై ఒక తీర్మానం చేసింది. అదేమంటే 1886 మే 1 నాడు దేశమంతటా ఎనిమిది గంటల పని దినం అనే నినాదంతో సమ్మెకు దిగాలి. మధ్యలో ఉన్న రెండేళ్ల కాలంలో కార్మికులను సమ్మెకు

సిద్ధం చేయాలి. అందుకోసమే దేశమంతటా ఎనిమిది గంటల లీగ్‌లు ఏర్పడ్డాయి.

**ఎ ఎఫ్ ఎల్** అప్పటికి రెండు మూడేళ్లకు ముందే పుట్టింది. అంతకు ముందు నుంచే చాలా ఏళ్లుగా కార్మికుల్లో పనిచేస్తున్న మరో కార్మిక సంస్థ ఉంది. దాని పేరు నైట్స్ ఆఫ్ లేబర్. తెలుగులో కార్మిక వీరులు అని దాని అర్థం. ఈ సంఘంలో సభ్యులు ప్రధానంగా నిపుణ కార్మికులే. 8 గంటల పని దినం ఉద్యమంలో కలిసి రమ్మని 1884 లోనే ఫెడరేషన్ వాళ్ళు చొరవ తీసుకొని నైట్స్ ఆఫ్ లేబర్ నాయకులను కోరారు. 1886 మే 1న జరగబోయే మహోద్యమాన్ని రెండు యూనియన్లు కలిసి నిర్వహించాలని వారు ప్రతిపాదించారు. రెండు సంఘాలు ఈ ఆ మేరకు ఒక సంయుక్త ప్రకటన కూడా చేశాయి.

అది అమెరికా శ్రామికుల్ని ఎంతగా ఉత్సాహపరిచిందంటే ఆ రెండు సంఘాలు 1886 మే 1 నాటికి తమ బలాలను రెండు మూడు రెట్లు పెంచుకున్నాయి. అయితే నైట్స్ ఆఫ్ లేబర్ నాయకులు తరువాత క్రమంగా 1886 మే ఒకటి ఉద్యమాన్ని నీరు కార్చాలని అన్ని విధాలా రహస్యంగా తంటాలు పడ్డారు. అయితే అప్పటికే రెండు సంఘాల్లోనూ ఉన్న సాధారణ కార్మికులు ఆ మేడేని విజయవంతం చేయడానికి గట్టిగా నిర్ణయించుకుని ఉన్నారు. ఆరోజు జరిగిన సమ్మెలో అమెరికా అంతట అంతకుముందు ఎన్నడూ పాల్గోనంతమంది యజమానులను ఎదిరించి మరీ పాల్గొన్నారు.  షికాగో నగరంలో మరీ ఉధృతంగా పాల్గొన్నారు. పోలీసులు ఆరోజు విచ్చలవిడిగా హింసకాండ జరిపారు.

ఆ హింసకాండకు నిరసనగా మళ్లీ మే మూడో తారీకున షికాగోలో శ్రామిక జనం పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈసారి పోలీసు బలగాలు వచ్చి జనం పై కాల్పులు జరిపి ఆరుగురు కార్మికులని పొట్టన పెట్టుకున్నారు. అనేకమంది కార్మికులను గాయపరిచారు. మళ్ళీ దీనికి నిరసనగా వెంటనే ఆ మనసటి రోజే మే నాలుగో తేదీన హే మార్కెట్‌లో జనం సమావేశమయ్యారు. సమావేశం శాంతియుతంగానే జరిగింది. అది ముగిసే సమయానికి పోలీసులు మందలు మందలుగా వచ్చిపడ్డారు. కార్మికుల పైన దాడికి దిగారు. ఇరుపక్షాలకు మధ్య తోపులాట జరుగుతున్న సందర్భంలో ఎవరో మధ్యలో ఒక బాంబు వేశారు. పోలీసుల్లో ఒక సార్జెంట్‌తో సహా ఏడుగురు పోలీసులు చనిపోయారు. నలుగురు కార్మికులు చనిపోయారు. ఆ తర్వాత రోజుల్లో ప్రభుత్వం నలుగురు నాయకులను హడావుడిగా ఉరితీసింది. వారి పేర్లు 1. పార్సన్స్ 2. స్పైస్ 3. ఫిషర్ 4. ఏంగెల్. అక్కడితో ఆ ఘట్టం ముగిసింది.

మళ్లీ రెండేళ్లకు 1888లో ఏఎఫ్ఎల్ మహాసభ మేడే తీర్మానం చేసింది. మే ఒకటి అప్పటికే ఒక చారిత్రక దినంగా మారిపోయింది. 1890 మే ఒకటో తేదీన మరొక్కసారి దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలన్నదే ఆ నిర్ణయం. దాన్ని ఆ మరుసటి సంవత్సరం 1889లో జరిగిన రెండో ఇంటర్నేషనల్ మొదటి మహాసభ కూడా ఆమోదించింది. 1890 మే ఒకటో తేదీన ఒక్క అమెరికాలోనే కాక ప్రపంచంలో వీలున్న ప్రతి చోటా కార్మికులు పనిముట్లను అవతలపడేసి సమ్మెకు దిగాలని ఇంటర్నేషనల్ మహాసభ ఆనాడు తీర్మానించింది.

కమ్యూనిస్టు ప్రణాళిక జర్మన్ పునర్ముద్రణకు సరిగా 1890 మే 1న ముందుమాట రాస్తూ ఏంగెల్స్ ఏమన్నాడో చూద్దాం "ఎనిమిది గంటల పని దినమే ప్రమాణంగా ఉండేలా చట్టం చేయాలని 1866లో జెనీవాలో జరిగిన ఇంటర్నేషనల్ మహాసభ ప్రకటించింది. అదే డిమాండ్‌ని మళ్లీ 1889లో పారిస్ కార్మిక మహాసభ ప్రకటించింది. దాన్ని సాధించే ఏకైక తక్షణ లక్ష్యంతో యూరప్ అమెరికాల శ్రామికవర్గం ఈరోజున నేను ఈ మాటలు రాస్తున్న సమయంలో ఒకే జెండా కింద ఒకే సైన్యంగా సమీకరించబడిన తన పోరాట శక్తులను బేరీజు వేసుకుంటుంది. సకల దేశ శ్రామికులు సమైక్యమైనారన్న సంగతిని చాటి చెప్పే ఈనాటి దృశ్యం అన్ని దేశాల పెట్టుబడిదారుల భూస్వాముల కళ్ళు తెరిపిస్తుంది. ఈ దృశ్యాన్ని తన సొంత కళ్ళతో చూడడానికి ఇంకా నా పక్కన మార్క్స్ ఉ ండి ఉంటేనా!"

ఆ రకంగా 1890 మే ఒకటి అంతర్జాతీయ శ్రామిక వర్గ ఐక్యత దినంగా మారింది. అప్పటినుంచి మేడే ప్రపంచ కార్మిక పోరాట దినంగా నిలిచిపోయింది. యజమానులు మేడేని ఒక బెదదగా ఒక తలనొప్పిగానే పరిగణించారు. మేడే రోజున పని మానేసి ఊరేగినందుకు జరిమానాలు, ఇతర శిక్షలు విధించడానికి అనేక పరిశ్రమల్లో ఆపేశారు. దానివల్ల కార్మికులు మరింతగా రెచ్చిపోతారని యజమానుల్లో కొంత జంకు మొదలైంది.

1890 మే 1న రష్యన్ శ్రామిక వర్గం కూడా అనేక నగరాల్లో సమ్మెలో పాల్గొంది. ఆ సందర్భంగా ఖార్కివ్ నగరంలో కార్మిక సభలో లెనిన్ మాట్లాడారు. ఫ్రాన్స్, ఇంగ్లాండ్, జర్మనీ దేశాల కార్మికులు తమ పోరాటాల ద్వారా ఎన్నో హక్కులు సాధించుకోగలిగారని ఆయన వివరించాడు. ఖార్కివ్‌లో చాలా పెద్ద ప్రదర్శన నిర్వహించగలిగినందుకు ఆయన వారిని కొనియాడారు. అయితే మేడే రోజు ప్రదర్శనలో స్థానిక సమస్యలను ఖార్కివ్ కార్మిక నాయకులు జోడించారు. దానిని ఆయన తప్పుపట్టారు. మేడే నినాదాన్ని కేవలం సార్వత్రిక సమస్యలపై మాత్రమే కేంద్రీకరించాలని ఆయన వివరించారు. పని గంటల తగ్గింపు, సార్వత్రిక ఓటింగ్, యుద్ధం, రాజకీయ ఖైదీల విడుదల, సంఘం పెట్టుకునే హక్కు, ప్రదర్శన చేసే హక్కు లాంటి అంశాలను మాత్రమే స్వీకరించాలని ఆయన కోరాడు. ఇది స్పష్టంగా మేడేని పోరాట దినంగా గుర్తించిన ధోరణి, శ్రామికవర్గం పోరాడకుండా ఏది సాధించలేదని అవగాహనతో కూడిన ధోరణి ఇది.

అయితే మరో రకం ధోరణి కూడా కార్మిక వర్గంలో క్రమంగా జొరబడింది. ఇది ఒక విషాదకరమైన చారిత్రక వాస్తవం. ఆ మరుసటి ఏడాది అంటే 1891లో బ్రస్సెల్స్‌లో జరిగిన రెండో ఇంటర్నేషనల్ మహాసభలో ఈ మరో ధోరణి బయటకు వచ్చింది. అది మేడేని నీరుగార్చి దాని పోరాటస్ఫూర్తిని చంపి దాన్ని ఒక పోరాట దినంగా కాక ఒక వేడుక దినంగా మార్చే ప్రయత్నం జరిగింది.

మేడే ప్రదర్శనలు మే 1న కాకుండా మే ఒకటి తర్వాత వచ్చే ఆదివారం నాడు జరుపుకోవాలని ఈ కొత్త ధోరణి ప్రతిపాదన. ఆదివారం సెలవుదినం కాబట్టి పెట్టుబడిదారులకు నొప్పి కలకుండా వారితో తలపడాల్సిన అవసరం లేకుండా మేడేని వేడుకగా జరుపుకోవచ్చు అన్నది ఆ ధోరణి ఆలోచన. ఈ ధోరణికి బలమైన ప్రతినిధులు బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకులు. వారికి వత్తాసుగా నిలబడిన వారు జర్మన్ సోషల్ డెమోక్రాట్ నాయకులు. మొదట ఎంతో విప్లవకరంగా ప్రారంభించి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని నిలబడిన జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ క్రమంగా రివిజనిజంలోకి జారిపోయింది.

మేడే ప్రధాన లక్ష్యం ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకోవడం. దానికోసం మేడేని పోరాట దినంగా స్వీకరించాలా? వేడుక దినంగా జరుపుకోవాలా? ఏ మార్గం తోడ్పడుతుంది?

పోరాట దినంగా పరిగణిస్తే యజమానులతోనూ పెట్టుబడిదారీ ప్రభుత్వ బలగాలతోనూ తలపడక తప్పదు. వారి నీతిని వారి విధానాలని వారి వాదనలనీ వారి బూటకాన్ని ఎత్తిచూపక తప్పదు. మొత్తంగా వారిని సవాలు చేయక తప్పదు. చరిత్రలో ఏనాడైనా పనిచేసే వారికి ఏ పోరాటం లేకుండా పైవాళ్లు ఉదారంగా ఏ చిన్న సదుపాయాన్నయినా సమకూర్చారా?

ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నాక మేడేని ఒక వేడుక దినంగా జరుపుకుందామంటే దానికి కొంత అర్థం ఉంది. కానీ ఆ లక్ష్యాన్ని సాధించకుండా ఒకపక్క కార్మిక నాయకులుగా ఉంటూనే పెట్టుబడిదారుల సంకలో కూర్చొని వారికి ముచ్చట్లు చెబుదామని అనుకోవడంలో అర్థమేముంది? శ్రామికోద్యమంలో సంస్కరణవాదులు రివిజనిస్టులు చేసిన పని సరిగ్గా అదే. ఈ ధోరణులు కార్మిక వర్గాన్ని గందరగోళపర్చడంలోనూ ఉద్యమానికి అవకాశవాదాన్ని మప్పడంలోనూ చాలావరకు సఫలం అయ్యాయి.

ఇవే ధోరణులు అంతర్జాతీయ శ్రామిక ఉద్యమంలో పెరుగుతూ పోయాయి. ఇందుకు మినహాయింపులు లేవని కాదు.

రష్యాలో లేనా (సైబీరియా) బొగ్గు గనులలో పని గంటలు తగ్గింపు కోసం 1912 ఏప్రిల్‌లో తాడోపేడో తేల్చుకునే స్థాయిలో పోరాటం జరిగింది. జారిస్ట్ పోలీసులు పిచ్చి పట్టినట్లు కాల్పులు జరిపి 250 మందిని పొట్టన పెట్టుకున్నారు. వందల మందిని గాయపరిచారు. కార్మికులు భయపడి పోవాలని ఆనాటి జార్ ప్రభువుల ఆశ. కానీ ఆ ఘటన మొత్తం రష్యన్ కార్మిక వర్గాన్ని కొట్టి నిద్రలేపింది. శ్రామికవర్గం కోపంతో ఊగిపోయింది. ఆ మరుసటి నెలలో మే 1న రష్యా అంతటా కార్మిక వర్గం సమ్మెకు దిగింది. ఆ వేళ్టి నుంచి 1917లో జారు ప్రభుత్వాన్ని కూల్చేదాక శ్రామిక ప్రజలు నిర్విరామంగా పోరాడారు. 1905 నాటి విప్లవం తర్వాత మళ్లీ రష్యా విప్లవ పరిస్థితిలో ప్రవేశించింది అంటాడు లెనిన్.

ఆ మరుసటి సంవత్సరం 1913లో మాట్లాడుతూ మేడేని పోరాట దినంగా నడపాలన్నది ఒక అద్భుతమైన ఆలోచన అంటుంది రోసా లక్సెంబర్గ్. అంతర్జాతీయంగా కోట్లాదిమంది శ్రామికులు ఏకకంఠంతో నినాదిస్తూ పాల్గొనే విప్లవ కార్యాచరణ దినం మేడే అంటుందామె.

1914లో ప్రపంచ యుద్ధం ముంచుకొచ్చింది. అది రాక ముందు నుంచే యుద్ధం రాబోతుందని కార్మిక నాయకులు అందరికీ తెలుసు. యుద్ధం వస్తే ఏం చేయాలి అన్న దానిపై ఎన్నో చర్చలు కూడా సాగాయి. అన్ని దేశాల్లోనూ కార్మిక వర్గం యుద్ధాన్ని వ్యతిరేకించాలనే తీర్మానాలు 1907 నుంచి 1912 దాకా జరిగిన రెండో ఇంటర్నేషనల్ సభలు అన్నిటిలోనూ నెగ్గాయి. ఏ దేశ కార్మికులు ఆ దేశ బూర్జువా ప్రభుత్వాలను ఎదిరించాలని కూడా తీర్మానించాయి. రాబోయే సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా కార్మికులు ప్రతి దేశంలోనూ ముందు నుంచి ప్రచారం చేయాలని తీర్మానాలు కూడా నెగ్గాయి. కానీ తీరా యుద్ధం వచ్చాక జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాల్లో కార్మిక నాయకులు పితృభూమి రక్షణ పేరుతో తమ తమ సొంత ప్రభుత్వాలను కౌగిలించుకున్నారు. యుద్ధం 1914 జూలైలో మొదలై 1918 నవంబర్లో అంతమైంది. 1915 మే డే నాడు సమ్మెకు దిగరాదని జర్మన్ **ఎంపీడీ** పార్టీ కార్మికులను కోరింది. ఫ్రాన్స్‌లో సోషలిస్టు పార్టీ అంతకంటే రెండు అడుగులు వెనక్కి పోయి పాలకవర్గాల ముందు చేతులు కట్టుకుని తాము తమ కార్మికులు పాలకులకు ఎటువంటి ఇబ్బంది కలిగించమని హామీ ఇచ్చింది. యూరప్‌లో ప్రధాన దేశాలు అన్నిటిలోనూ దాదాపు ఇదే జరిగింది.

రష్యన్ బోల్షివిక్కులు ఈ ధోరణికి ఎదురొడ్డి నిలబడ్డారు. చివరికి రాజ్యాధికారాన్ని గెలుచుకున్నారు. జర్మనీలో రోసా లగ్జెంబర్గ్ కార్ల్ లీబ్నెక్‌లాంటి కొద్ది మంది విప్లవకరంగా నిలబడ్డారు. కానీ మెజారిటీ నాయకత్వం చేసిన ద్రోహం కారణంగా ఆహుతైపోయారు. అమెరికా ఈ యుద్ధంలో కాస్త ఆలస్యంగా పాల్గొంది. ఆ చర్యను అమెరికా సోషలిస్టు పార్టీ దాన్ని వ్యతిరేకించింది. అయితే ఆ పార్టీ కూడా కడకంటా విప్లవకారంగా నిలబడలేదు. దిగజారిపోయింది.

నిజానికి తాము ఆమోదించిన ఇంటర్నేషనల్ తీర్మానాలకు ఆనాడు కార్మిక నాయకులు కట్టుబడి ఉంటే ప్రపంచ చరిత్రే మరో తీరున ఉండి ఉండేది.

మేడేకి ఆ తర్వాత కూడా ఎంతో చరిత్ర ఉంది. అయితే మేడే ఆవిర్భావం గురించి అది సాధించిన జయాపజయాల గురించి అది గురైన ఆటుపోట్ల గురించి అది ఎదుర్కొన్న అపసవ్య ధోరణుల గురించి అది చెప్పే పాఠాల గురించి స్థూలంగా తెలుసుకోవడానికి ఈ వివరణ సరిపోతుందని ఆశిస్తున్నాను.

ఎనిమిది గంటల పని దినం, వారాంతపు సెలవులు, సార్వత్రిక ఓటింగ్, కొన్ని కనీస మానవ హక్కులు, వాక్ స్వాతంత్రం, సంఘం పెట్టుకునే స్వేచ్ఛ వగైరా సదుపాయాలను ఈరోజు ఏదో ఒక స్థాయిలో మనం అనుభవిస్తున్నాం వాటిని పోరాడి సాధించిన అంతర్జాతీయ శ్రామిక వర్గానికి కృతజ్ఞతలు తెలుపుకోవడం మన బాధ్యత. ఇంకా సాధించాల్సినవి ఎన్నో ఉన్నాయి శ్రమజీవులతో భుజం భుజం కలిపి వాటిని సాధించుకోవడానికి అడుగులు వేయడమే మన కర్తవ్యం.

# మండపేట విలేకరి సుబ్బరాజు మృతి



మండపేట ప్రజాశక్తి విలేకరి పల్లి సుబ్బరాజు మే 2వ తేదీ అర్ధరాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. గత ఎనిమిదేళ్లుగా ఈయన కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. ఇటీవల సమస్య తీవ్రం కావడంతో కాకినాడ వెళ్ళి డయాలసిస్ చికిత్స పొందారు. రెండు రోజులు క్రితమే కాకినాడ ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారు. మే 2వ తేదీ అర్ధరాత్రి శ్వాస సంబంధిత సమస్య రావడంతో హుటాహుటిన కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రికి తరలించారు. అయితే సుబ్బరాజును పరిశీలించిన వైద్యులు మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. సుబ్బరాజు తన చివరి శ్వాస వరకు ప్రజలు కోసం పని చేసారు. చనిపోయేరోజు సాయంత్రం కూడా ఆయన వార్తలు పంపించారు. సుబ్బరాజు వివాదాలకు దూరంగా వుండేవారు. మంచి వ్యక్తిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సుబ్బరాజు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు వి.నవీన్‌రాజ్, ఎం.లక్ష్మణ్‌లు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సుబ్బరాజు మృతి పట్ల అన్ని రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు సంతాపం తెలియజేశారు.

# జంగారెడ్డిగూడెంలో ఉగాది ఉత్సవాలు

ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ప్రియదర్శిని కళాశాలలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఉగాది సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వారధి ట్రస్ట్ చైర్మన్ వలవల తాతాజీ నాలుగవ వార్డు కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా పదవులు పొందిన జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే రవి కిరణ్. జిల్లా జాయింట్ సెక్రెటరీ కలపాల శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి కడిమి రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు డి లోకేష్‌లను ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు పొందిన కడలి గాంధీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర్రావు ప్రియదర్శిని కళాశాల ప్రిన్సిపాల్ అలుగు ఆనంద్ శేఖర్ పాల్గొన్నారు. కేఎస్ శంకరరావు మాట్లాడుతూ పాత్రికేయులంతా ఐక్యమత్యంతో కలసి మెలసి ఉండాలని సమాజ శ్రేయస్కు పాటుపడాలని అన్నారు. ముఖ్యఅతిథి అలుగు మాట్లాడుతూ ఉగాది తెలుగు వారందరికీ భాషా పండుగని కొనియాడారు. విలేకరులు ప్రజాసేవకు పాటుపడాలని కోరారు. వారధి ట్రస్ట్ చైర్మన్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ వల తాతాజీ మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే పాత్రికేయులు ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజా సమస్యలపై కలంతో గళంమెత్తుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ విలేకరులు ఐక్యమత్యంతో ఉండాలని జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తాలని మీడియా మిత్రులందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జంగారెడ్డిగూడెం అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు కార్యదర్శి పిఎన్వి రామారావు పాత్రికేయులు ఏ రంగ ఎం కిషోర్ కుమార్ స్వామి జి వెంకటేశ్వరరావు పరసా రాంబాబు పామర్తి నాగరాజు బండి ప్రసాద్ బాబురావు యు కృష్ణ పి రాంబాబు ఏ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సుందర ప్రశాంత కిర్గిస్తాన్

కె.మంజరి

ఢిల్లీలో మార్చి 14 మధ్యాహ్నం ఏరో నోమాడ్ వారి విమానం ఎక్కి రాజధాని బిష్కెక్ పయనమయ్యాం. మా మిత్ర బృందంలో మొత్తం పదిమందిమి ఉన్నాం. కొందరికి అదే తొలి విదేశీ ప్రయాణం కూడా. ఉత్సాహం ఉరకలు వేస్తున్నా మూడు గంటలు ప్రయాణించాలా అనుకుంటూ నిట్టూర్పులు విడుస్తున్న సమయంలో మబ్బుల మధ్య మంచు పర్వతాలు మెరుస్తూ కనిపించాయి. అలా రెండు గంటలపాటు కళ్ళు తిప్పనీయని అందంతో మెరిసిపోతున్న తియాన్ షాన్ పర్వతాల మీదుగా ప్రయాణించాక కిర్గిస్తాన్‌లో ప్రవేశించింది మా విమానం. మనాస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మేము అడుగు పెట్టేటప్పటికి సాయం సంధ్య అవుతోంది. మంచు దూది పింజల్లా కురుస్తూ స్వాగతం పలికింది. మా బృందంలో అత్యధికులకు హిమపాతాన్ని చూడటం అదే ప్రథమం. అలా ఈ చలికాలపు చివరి హిమపాతాన్ని దర్శించే అవకాశం కలిగింది. చలికి వణుకుతూ విమానాశ్రయం లోనికి పరిగెత్తాం. లగేజీ రాగానే మాకోసం ఎదురు చూస్తున్న వాహనంలోకి ఎక్కాం. ఆ వాహనం మన మెటాడోర్ వ్యాన్ లాగా ఇంకాస్త పెద్దదిగా ఉంది. వాటిని మష్రూత్కా అంటారు. బిష్కెక్ నగరానికి వెళ్లే దారి పొడుగునా మంచు కొండలు. ఎటు చూసినా నేలంతా దూదిపరిచినట్టు మంచు కప్పేసి కనిపించాయి.

కిర్గిస్తాన్ మధ్య ఆసియాలోని ఒక చిన్న దేశం. చరిత్రాత్మక రవాణా మార్గమైన సిల్క్ రూట్ లో ఈ దేశం ఉంది. సిల్క్ రూట్‌లో భాగంగా ఉన్న ప్రాంతాలను యునెస్కో వారసత్వ సంపదగా గుర్తించింది. కిర్గిస్తాన్‌లో ఎక్కడ చూసినా కొండలే కనిపిస్తాయి. అవన్నీ తియాన్ షాన్ శ్రేణికి చెందినవే. కొంత భాగం పామీర్ శ్రేణి కూడా ఉందంటారు. తజకస్థాన్, ఉజ్బెకిస్తాన్, కజకస్తాన్, చైనా దేశాలు సరిహద్దులుగా ఉన్న ఈ దేశంలో ఆరు





నెలలు చలికాలం, మిగతా ఆరు నెలలు వేసవికాలం. వేసవికాలంలోనే ఇక్కడ వ్యవసాయం సాగుతుంది. పండ్లు, కూరగాయలు, మొక్కజొన్న ఎక్కువగా పండిస్తారు. పశుపోషణ ముఖ్యంగా ఆవులు, గొర్రెలు, మేకల పెంపకం ఎక్కువ. కిర్గిస్తాన్‌లో మేమున్న ఆరు రోజుల్లో బిష్కేక్ నగర పరిసరాలను నగరానికి 250 కిలోమీటర్ల దూరంలోని ఇసీకుల్ సరస్సుని సందర్శించాం. దేశం మొత్తం జనాభా 70 లక్షలకు మించదు. అందులో మూడో వంతుకు పైగా బిష్కేక్ నగరంలోనే ఉంటారు. కిర్కిస్తాన్ ప్రజలు నెమ్మదస్తులు. మనలా గట్టిగా మాట్లాడటం అనేది ఎక్కడా చూడలేదు. శబ్దం వారికి పడదులా ఉంది. మనవాళ్ళు ఎవరైనా గట్టిగా మాట్లాడిన విసుగ్గా చూడడం కనిపించింది.

**మౌలిక సదుపాయాలు భేష్**

బిష్కేక్ నగరం పరిశుభ్రంగా విశాలమైన రోడు, రోడ్ల పక్కన పెద్ద పార్కులతో చాలా అందంగా ఉంది. నిరంతరం మంచు కురుస్తూ చిత్తడిగా ఉండే ప్రాంతమైనా రహదారులు బాగానే ఉన్నాయి. ప్రజలంతా ఆరోగ్యంగా కనిపించారు. ఈ దేశంలో విద్య, వైద్యం ఉచితం. పిల్లలంతా 11 లేదా 12 తరగతి వరకు ఉచితంగా చదువుకోవచ్చు. కిర్గిజ్, రష్యన్ భాషలు తప్పనిసరి. ఇప్పుడిప్పుడే కిర్గిజ్ భాషలోనూ పూర్తిస్థాయి బోధన జరుగుతుంది. పాఠశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఎక్కువ. ఇంగ్లీష్ మీడియంలో చదివించాలనుకునే వారు ప్రైవేట్ పాఠశాలలకు పంపుతారు. వాటి సంఖ్య చాలా తక్కువ. ఫీజు చాలా ఎక్కువ. విస్తీర్ణం, జనాభా రీత్యా చిన్న దేశమైనా మౌలిక సదుపాయాలన్నీ బాగున్నాయి. ఆసుపత్రులు అత్యాధునికంగా ఉన్నాయి అన్ని విభాగాలు ఒకే చోట కాకుండా వేరువేరు విభాగాలకు వేరు వేరు ఆసుపత్రులు ఉన్నాయి.

**మహిళలకు అత్యంత సురక్షితం**

దేశ జనాభాలో అత్యధికులు ముస్లింలు. చాలా అందంగా కట్టిన మసీదులు కనిపించాయి. ఇతర మతాలవారూ ఉన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు. ఏ సమయంలో ఎక్కడికి వెళ్లాల్సి వచ్చినా వారు భయపడాల్సిన పనిలేదు. ఎవరినీ తోడు తీసుకువెళ్లాల్సిన అవసరం లేదని కిర్గిజ్‌లో చదువుతున్న భారతీయ విద్యార్థులు చెప్పారు. జీరో క్రైమ్ దేశమని, గత పదేళ్లలో నేరాలకు సంబంధించిన ఒక్క వార్త కూడా వినలేదని ఉద్యోగరీత్యా చాలాకాలంగా ఈ దేశంలో ఉంటున్నవారు చెప్పారు. **మూలాలని మరిచిపోలేదు**

కిర్గిస్తాన్ సంచార జాతుల సముదాయం. మధ్య సైబీరియా నుంచి వలస వచ్చినందున అంతా మంగోలాయిడ్ ముఖకవళికలతో ఉంటారు. తుర్కులు, మొగలులతో సహా ఎంతోమంది దురాక్రమణలకు గురైన ఈ ప్రాంతం 19వ శతాబ్దంలో రష్యా సామ్రాజ్యంలో భాగమయింది. సోవియెట్ యూనియన్ ఆవిర్భావం తర్వాత కిర్గిజియా రిపబ్లిక్‌గా ఉంది. 1991లో సోవియట్ నుంచి విడివడి స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఇన్ని చారిత్రక పరిణామాల్లో కూడా కిర్గిజ్ ప్రజలు తమ మూలాలని, వారసత్వాన్ని మరువలేదు. కోల్పోలేదు. రెండువేల ఏళ్ళ క్రితం ఆ ప్రాంతంలోని తెగలన్నింటినీ ఏకం చేసిన మనాస్‌నే హీరోగా నేటికీ భావిస్తారు. ఆయన గురించి రాసిన పదిలక్షలతో పదాలతో కూడిన మనాస్ కావ్యం గిన్నిస్‌బుక్ రికార్డులకు ఎక్కింది. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది. బిష్కేక్ నగరంలో ప్రధాన కూడలిలో మనాస్ విగ్రహం ఉంది. ఆ కూడలిలో జాతీయ ఉత్సవాలను జరుపుకుంటూ ఉంటారు. మేము అక్కడ ఉండగా వారి నూతన సంవత్సర ప్రారంభమైన నూరోజ్ కోసం ఆ కూడలిలో సాంస్కృతిక కార్యక్రమాల సన్నాహాలు జరుగుతున్నాయి. మనాస్ విగ్రహం సమీపంలోనే కిర్గిజ్ పార్లమెంటు భవనం కూడా



ఉంది. అలాగే కిర్గిజ్ జాతీయ పతాకం కూడా వారి మూలాలను ప్రతిబింబిస్తోంది. చక్కని అరుణ వర్ణం, మధ్యలో పసుపు పచ్చని సూర్యుడు, సూర్యుడు మధ్యలో సంచార జీవనానికి ప్రతీక అయిన యోర్త (సంచార గృహం లాంటిది) చిత్రం. ఆ జెండా అందాన్ని చూసితీరాల్సిందే. అలాగే ప్రతి సెప్టెంబర్‌లో నొమాడిక్ గేమ్స్‌ని కూడా కిర్గిస్తాన్ నిర్వహిస్తోంది. 2014లో క్రికెట్ ప్రారంభించిన ఈ క్రీడలకు ఇప్పుడు ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది. చాలా సంచార జాతుల ప్రజలు ఇందులో పాల్గొంటారు. ఇప్పటికీ 'యోర్త'లలో నివసించేవారు ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు.

**భారతీయ పేర్లు**

కిర్గిస్తాన్‌కు భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇప్పటివరకు ప్రధానులైన వారందరూ ఈ దేశాన్ని సందర్శించారు. బిష్కేక్‌లో ఒక ప్రధాన రహదారికి మన జాతిపిత గాంధీజీ పేరు పెట్టారు. మన తొలి ప్రధాని నెహ్రూ తన కుమార్తె ఇందిరతో సహా కిర్గిజ్‌లో పర్యటించారు. ఆ సమయంలో పుట్టిన చాలామంది ఆడపిల్లలకు ఇందిర పేరు పెట్టుకున్నారని కిర్గిజ్ మెడికల్ అకాడమీ రెక్టార్ ఇందిర తెలిపారు. కుమార్, దినేష్ వంటి పేర్లు కూడా వినిపించాయి. బాలీవుడ్ ప్రభావం కూడా ఎక్కువే.

మేము కిర్గిస్తాన్ వెళ్ళింది చలి కాలపు చివరి రోజులు. వసంత ఆగమన వేళ కావడంతో అటు హిమపాతాన్ని ఇటు మంచు కరిగి పచ్చదనం బయటపడే ప్రకృతి వైచిత్రిని కొంతవరకు చూడగలిగాము. ఏప్రిల్ నుంచి కొండలపై మంచు కరిగి రకరకాల పూలతో నిండి రంగులు మారుతూ కనిపిస్తాయి. అది ఎంతో కన్నుల పండువగా ఉంటుందని అక్కడ వైద్య విద్య అభ్యసిస్తున్న తెలుగు విద్యార్థులు చెప్పారు. రహదారుల పొడవునా ఉన్న రకరకాల వృక్షాలు ఇప్పుడు మోడు వారినట్టు కనిపిస్తున్నా వసంత ఆగమనంతో చిగురించి భలే అందంగా ఉంటాయని ఆపిల్, చెర్రీ చెట్లు ఎటు చూసినా కనిపిస్తాయని పండ్లు పోసుకొని తిన్నా ఎవరూ ఏమనరని తెలిపారు

**జిగేలుమనిపించే ఇసీకుల్ సరస్సు**

బిష్కేక్ నగరానికి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో ఇసీకుల్ అనే ఉప్పునీటి సరస్సు ఉంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉప్పునీటి సరస్సు ఇది. తెల్లవారుఝామునే మంచు తెరల మధ్య బిష్కేక్ నుంచి బయలుదేరి వెళ్లిన మాకు సరస్సు అందం కళ్ళు మిరుమిట్లు గొలిపింది. మంచు కొండల నేపథ్యంలో గాఢ నీలివర్ణంతో మెరిసిపోతున్న ఇసీకుల్ అందాన్ని చూసి చేరాల్సిందే తప్ప మాటల్లో వర్ణించలేం. 6236 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, 182 కిలోమీటర్ల



పొడవు ఉండే ఈ సరస్సు లోతు 278.4 మీటర్లు. ఇంత పెద్దగా ఉన్న ఇది సరస్సా లేక సముద్రమా అని అనుమానం కలిగేలా ఉంది. సరస్సులో పడవ ప్రయాణం మరువలేని అనుభవం. శీతాకాలంలో దేశమంతా ఉన్న సరస్సులు, నదులు, జలపాతాలు, గడ్డకట్టినా ఈ సరస్సు మాత్రం గడ్డ కట్టదు. ఇందులోని నీటిలో లవణాల సాంద్రత ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. ఈ సరస్సుకి మంచి బీచ్ కూడా ఉన్నది. ఈ బీచ్ లోనే ఏటా నొమాడిక్ గేమ్స్ నిర్వహిస్తారు. సరస్సుకు అతి దగ్గరలోనే ఐ ఎస్ హెచ్ ఎం కళాశాల శాఖ ఉంది. ఇక్కడ తెలుగు విద్యార్థులు చాలామంది ఉన్నారు. ఇంత చక్కని చోట చదువుకునే అవకాశం లభించడం తమకెంతో అదృష్టం అని వారు చెప్పారు. సరస్సును చూశాక మాకూ ఆ అభిప్రాయమే కలిగింది. కిర్గిస్తాన్‌లో వివిధ రకాల డ్రైఫ్రూట్స్ లభిస్తాయి. ముఖ్యంగా వాల్‌నట్స్. బాగా చౌక. మామూలుగా మనం చూసే గుండ్రంగా గోధుమ రంగులో ఉండేవి కాక తెల్లగా కోడిగుడ్డు ఆకారంలో ఉన్నవి కనిపించాయి.

వీటిని హేజిల్ నట్స్‌ను చాక్లెట్స్ ద్రావణంలో ఉడికించి ఎండబెట్టి అమ్మినవి అద్భుతమైన రుచిగా ఉన్నాయి. హెూప్ బజార్ గా పిలిచే పెద్ద స్థానిక మార్కెట్లో ఓవైపు అంతా డ్రై ఫ్రూట్లే. ఈ దేశం ఎగుమతుల్లో వీటి భాగం ఎక్కువే. హూప్ బజార్లో లభించనిది అంటూ లేదు. బంగారు ఆభరణాల నుంచి బట్టల దాకా వేటికవే వేరువేరు విభాగాలుగా ఉన్నాయి.

కిర్గిజ్‌లో ప్రపంచంలో తయారయ్యే అన్ని రకాల కార్లు కనిపించాయి. అయితే అవన్నీ సెకండ్ హ్యాండ్‌వే. బిష్కేక్ శివారులలో 20 ఎకరాలలో సెకండ్ హ్యాండ్ మార్కెట్ ఉన్నది. కిర్గిస్తాన్‌లో ఇంకా చూడవలసినవి చాలా ఉన్నా సమయాభావం వల్ల కొన్ని చూసాం. ఇవన్నీ కూడా మా మనసులపై చెరగని ముద్రవేశాయి. మరోసారి మరో రుతువులో సందర్శించాలి అనుకుంటూ కిర్గిజ్‌కు దస్విదానియా (గుడ్ బై) చెప్పాం.

# హిందీ మిలాప్ సంపాదకుడు వినయ్‌వీర్ కన్నుమూత



హైదరాబాద్ నుంచి వెలువడుతున్న ప్రముఖ హిందీ దినపత్రిక మిలాప్ సంపాదకులు వినయ్ వీర్ ఏప్రిల్ 27న కన్నుమూశారు. ఆయనకు 72 సంవత్సరాలు. హిందీ జర్నలిజంలో తనదైన ముద్ర వేసుకుని సుదీర్ఘకాలంగా హైదరాబాద్ నుంచి మిలాప్ ప్రచురణ కొనసాగిస్తున్నారు. జర్నలిస్టుగా, పత్రికాధిపతిగా ఆయన సేవలు మరువలేనివి. మిలాప్ పత్రిక జర్నలిస్టులను ప్రోత్సహిస్తూ చాలాకాలంగా యుధవీర్ మెమోరియల్ అవార్డులను బహుకరిస్తున్నది. ప్రతియేటా ఈ కార్యక్రమాన్ని జర్నలిస్టుల పండుగలా జరుపుతారు. వినయ్‌వీర్ అంత్యక్రియలు హైదరాబాద్‌లో ఏప్రిల్ 28వ తేదీ జరిగాయి. జర్నలిస్టుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించే వినయ్ వీర్ మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఇఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) అధ్యక్షులు ఎస్.వెంకట్రావు, ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ) కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజ్‌లు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో జర్నలిస్ట్ నరేష్ మృతి



రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వెల్దుర్తి సమీపంలో జర్నలిస్టు నరేష్ ఏప్రిల్ 24న మరణించారు. వెల్దుర్తి మండలంలో ప్రజాశక్తి దినపత్రికలో సుదీర్ఘ కాలం పని చేశారు. అనంతరం కొన్ని పత్రికల్లో పని చేశారు. వెల్దుర్తి హైవేలో లారీ ని ఢీకొన్నారు. హుటాహుటిన హైవే అంబులెన్స్ ద్వారా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చే మార్గ మద్యంలోనే మృతి చెందారని వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి ఆయన స్వగ్రామం వెల్దుర్తిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతి పట్ల ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, కో కన్వీనర్ రమేష్, కర్నూలు నగర అధ్యక్షుడు శివకుమార్‌లు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నరేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నరేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## కాకినాడ జిల్లాలో ఇటీవలకాలంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబసభ్యులకు, అనారోగ్యం పాలైన జర్నలిస్టులకు ఎపిడబ్ల్యుజెఎఫ్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన దృశ్యాలు











Partai Buruh
GARDA METAL


Cfdt:
Solidaires 44
MENU DU JOUR
CASSEROLADE
FAÇON MACRON
J'AI PEUR
DES FLICS,
PAS DU BLOC

# వర్ధిల్లాలి మే డే